# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

2


కడప | సంపుటి:01 | సంచిక:89 | మంగళవారం | ఫిబ్రవరి 18, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana


# ఉమా మహేశ్వరా ఉగ్రరూపం దాల్చాల్సిందే...

2

-మీ మౌనం మీడియా మాఫియాకు మరణాయుదం అవుతుంది..
-ఉదయిస్తున్న గ్యాంగ్ చేతిలో మీరున్నారని అంటుంటే..
-గ్యాంగ్ ల గలీజు పనులను మీ గన్ అవలేకపోతుందా...
-నాలుగో సింహము నే నడి వీధిలో నవ్వులపాలు చేస్తున్నారే..
-బెజవాడ పశ్చిమ నియోజకవర్గము లోనే ఇలా ఉంది..
-రాష్ట్రం మొత్తం భవానిపురం పోలీస్ స్టేషన్ వైపు చూస్తుంటే..
-బజారు మనుషుల కోసం మీ పరువు బజారుకీడుస్తుంటే..
-ఆ ఇద్దరి దగ్గర ఆధారాలు ఉన్నాయం టున్నారుగా..
-అసత్యపు రాతలపై మీ ఆయుధం ఉపయోగించలేరా..
-ఆ గ్యాంగ్ లంటే మీకు భయం వేస్తోందా...
-ఆ వాయిస్ లన్నట్టుగా అక్కడ అలా జరుగుతుందా..
-పత్రికల ముసుగులో మీ పరువు తీస్తుంటే..
- పాదం మోపుతారో ఈ పాడు పనులపై..
పరువు పోతుంది పరమేశ్వరా...
-మీ పరువు తీస్తున్నవారిపై పక్కా సమాచారం తీసుకోలేరా..
- పోలీస్ అని చాటి చెప్పలేరా...

## ప్రార్థనా మందిరాలపై పిటిషన్ల విచారణ ఏప్రిల్‌కు



న్యూఢిల్లీ : ప్రార్థనా మందిరాల (ప్రత్యేక నిబంధనల) చట్టం 1991కి సంబంధించిన పిటిషన్ల బొత్తిపై విచారణను ఏప్రిల్ మొదటి వారానికి సుప్రీం కోర్టు సోమవారం వాయిదా వేసింది. ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ విషయమై విచారణ జరుపుతుందని ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం తెలియజేసింది. ప్రార్థనా మందిరాల (ప్రత్యేక నిబంధనల) చట్టం 1991 చెల్లుబాటుకు సంబంధించిన కేసులో పలు సరికొత్త పిటిషన్లు దాఖలు కావడం పట్ల సర్వోన్నత న్యాయస్థానం సోమవారం ఉదయం అసహనం వ్యక్తం చేసింది.1947 ఆగస్టు 15 నాటికి ఉనికిలో ఉన్న ప్రార్థనా మందిరం మతపరమైన లక్షణాన్ని కొనసాగించాలని ఆ చట్టం నిర్దేశిస్తోంది. కక్షిదారు తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ సోమవారం విచారణ నిమిత్తం సరికొత్త పిటిషన్ దాఖలు గురించి ప్రస్తావించినప్పుడు 'మేము దానిని చేపట్టలేకపోవచ్చు' అని సిజెఐ స్పష్టం చేశారు. సోమవారం కేసుల విచారణ ప్రక్రియకు ముందు సీనియర్ న్యాయవాది ఆ విషయం ప్రస్తావించారు. 'పిటిషన్ల దాఖలుకు ఒక పరిమితి ఉంది. అంత ఎక్కువగా ఐఏలు (మధ్యంతర అర్జీలు) దాఖలు అయ్యాయి. మేము వాటిని చేపట్టలేకపోవచ్చు' అని సిజెఐ చెప్పారు. వాటికి మార్చిలో ఒక తేదీ ఇవ్వవచ్చునని ఆయన సూచించారు.వారణాసిలో జ్ఞాన్‌వాపి, మథురలో షాహి ఈద్గా మసీద్, సంభాల్‌లో షాహి జమా మసీదు సహా పది మసీదుల అసలు మతపరమైన లక్షణాలు నిర్ధారించుకోవడానికి సర్వే కోరుతూ వివిధ హిందు సంస్థలు దాఖలు చేసిన దాదాపు 18 దావాల్లో విచారణ ప్రక్రియలను సర్వోన్నత న్యాయస్థానం నిరుడు డిసెంబర్ 12 నాటి ఉత్తర్వు ద్వారా నిలిపివేసింది. సంభాల్‌లో ఘర్షణల్లో నలుగురు వ్యక్తులు మరణించిన విషయం విదితమే. కోర్టు ఆ తరువాత ఆ పిటిషన్లు అన్నిటినీ ఫిబ్రవరి 17న విచారిస్తామని ప్రకటించింది. 1991 చట్టం అమలు కోరుతూ డిసెంబర్ 12 తరువాత పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిలో ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ, సమాజ్‌వాది పార్టీ నేత, కైరానా ఎంపి ఇక్రా చౌదరి, కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్లు కూడా వాటిలో ఉన్నాయి.

## జీబీఎస్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష - జాగ్రత్తలు పాటించాలని ఆదేశం



- జీబీఎస్ కలకలం..జీబీఎస్ పై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు
-వ్యాధి నిర్ధారణ పరీక్షలపై దృష్టి సారించాలని సీఎం ఆదేశం

2

## కొత్త రేషన్ కార్డుల జారీకి ఏర్పాట్లు చేయండి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




-అర్హులైన వారు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేయకుండా అవగాహన కల్పించాలన్న ముఖ్యమంత్రి

-ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో కార్డులు జారీ చేయాలన్న ముఖ్యమంత్రి

-కొత్త కార్డులకు సంబంధించి డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు. అర్హులైన వారు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేయకుండా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీ చేయాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు డిజైన్లను పరిశీలించారు.కొత్త రేషన్ కార్డుల కోసం ఇప్పటికే లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన వారితో పాటు తమ రేషన్ కార్డులో కొత్తగా సభ్యులను చేర్చేందుకు కూడా దరఖాస్తు చేసుకున్న వారు ఉన్నారు. ఈ విషయాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.



2

## మహా కుంభమేళాలో పాల్గొనడం జీవితకాలపు అనుభూతి: నారా బ్రాహ్మణి

## ఎపిలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది: దాడిశెట్టి

2

## చైనా నుంచి వచ్చే ముప్పు ఊహకు అందదు: శామ్

2

## ఢిల్లీ, బిహార్, యుపిలో భూకంపం

# ఎపిలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది: దాడిశెట్టి


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైసిపికి చెందిన మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా విమర్శలు గుప్పించారు. తునిలో టిడిపికి ఒక్క కౌన్సిలర్ కూడా లేదని ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో దాడిశెట్టి మాట్లాడారు. తునిలో 30కి 30 కౌన్సిలర్లను వైఎస్ఆర్ సిపి గెలిచిందని ప్రశంసించారు. 9 మందిని మభ్యపెట్టి లాక్కొవడంతో పాటు వైఎస్ఆర్ కౌన్సిలర్లను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఛైర్ పర్సన్ ఇంటి చుట్టూ వేలాది మంది మోహరించారని, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. దీనిపై కచ్చితంగా కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. కోర్టులు, వ్యవస్థలంటే టిడిపికి లెక్కలేదని దాడిశెట్టి దుయ్యబట్టారు

# చైనా నుంచి వచ్చే ముప్పు ఊహకు అందదు: శామ్



ఢిల్లీ: తొలి నుంచి చైనాతో భారత్ అనుసరిస్తున్న వైఖరి ఇరు దేశాల మధ్య శత్రుత్వం పెంచుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా తెలిపారు. చైనాను భారత్ శత్రువుగా చూడవద్దని పేర్కొన్నారు. సోమవారం శామ్ మీడియాతో మాట్లాడారు. ఆ దేశం నుంచి వచ్చే ముప్పు ఊహకు అందని విధంగా ఉంటుందని హెచ్చరించారు. చైనాను గుర్తించడంతో పాటు గౌరవించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఇప్పటి నుంచి భారత్ తన వైఖరి మార్చుకొని చైనాను శత్రువులా చూడాటం మానుకోవాలని శామ్ సలహా ఇచ్చారు.

# ఢిల్లీ, బిహార్, యుపిలో భూకంపం




ఢిల్లీ: ఉత్తర భారత దేశంలో భూకంపం సంభవించింది. సోమవారం వేకువజామున ఢిల్లీ, యుపి, బిహార్ లో భూప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.0గా ఉందని భూపరిశోదన అధికారులు పేర్కొన్నారు. సివాన్‌లోని భూకంప కేంద్రం పది కిలోమీటర్ల లోతులో ఉన్నట్టు వెల్లడించారు. ఇవాళ తెల్లవారుజామున 5.35 గంటలకు ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, గజియాబాద్‌తో పాటు బిహార్‌లో 8.02 గంటలకు భూకంపం సంభవించింది. భూప్రకంపనలు చోటుచేసుకున్నప్పుడు భారీ శబ్ధం వచ్చినట్టు ప్రజలు తెలిపారు. అపార్టుమెంట్లు, విద్యుత్ స్తంభాలు ఊగిపోయాయని తెలియజేశారు. దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. ఢిల్లీలో మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని, భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆస్తి నష్టం, ప్రాణ నష్టం వివరాలు ఇంకా తెలియలేదు.

# మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది?: కవిత

-బీసీల జనాభాను కరెక్ట్ గా లెక్కించాలనేదే తమ డిమాండ్ అన్న కవిత
-కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని మండిపాటు
-రాష్ట్రంలో కేసీఆర్ ను తలుచుకోని గుండె లేదని వ్యాఖ్య

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-



బీసీ కులగణన అంశం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. తెలంగాణ కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కలపై జరుగుతున్న చర్చను పక్కదోవ పట్టించడానికి... మోదీ బీసీనా? కాదా? అనే చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని విమర్శించారు. రాహుల్ గాంధీది ఏ మతమంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆ చర్చను కొనసాగించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు.

మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది? అని కవిత అన్నారు. బీసీల జనాభాను కరెక్ట్ గా లెక్కించాలనేదే తమ డిమాండ్ అని చెప్పారు. పక్కా లెక్కలతో అసెంబ్లీలో కాంగ్రెస్ బిల్లు పెట్టాలని... దాన్ని కేంద్రంలో బీజేపీ ఆమోదించాలని అన్నారు. ఇది చేయకుండా మోదీ కులం గురించి, రాహుల్ మతం గురించి మాట్లాడుకుంటున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలను మోసం చేయవద్దని హెచ్చరించారు. వంకర టింకర మాటలు మాట్లాడుతూ ప్రజలను రేవంత్ రెడ్డి ఆగం చేస్తున్నారని దుయ్యబట్టారు. 14 నెలల పాలనలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నరకం చూపిస్తోందని అన్నారు. ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ను తలుచుకోని గుండె లేదని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే... కేసీఆర్ ను ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. అందరి ఆశీర్వాదంతో, తన శక్తియుక్తులతో రాష్ట్రాన్ని కేసీఆర్ ముందుకు తీసుకెళతారని అన్నారు.

# జీబీఎస్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) కేసులు పెరుగుతుండటం కలకలం రేపుతోంది. గుంటూరులోని జీజీహెచ్ లో ఓ మహిళ మృతి చెందడం ఆందోళను పెంచుతోంది. అధికారిక లెక్కల ప్రకారం ఏపీలో ఇప్పటి వరకు 17 కేసులు నమోదయ్యాయి. అయితే, ఈ సంఖ్య ఇంతకంటే ఎక్కువగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇది అంటువ్యాధి కాదని వైద్య నిపుణులు చెబుతున్నా... ప్రజల్లో మాత్రం ఆందోళన తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో జీబీఎస్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. బీజీఎస్ కేసులు, వ్యాధి లక్షణాలపై అధికారులతో చర్చించారు. వ్యాధి కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలపై దృష్టి సారించాలని... ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలను కల్పించాలని చెప్పారు. ఇంజెక్షన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జీబీఎస్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ కార్యదర్శి కృష్ణబాబు, ఆరోగ్యశాఖ్య సీనియర్ అధికారులు పాల్గొన్నారు.




# శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

**-ఈ నెల 26న మహా శివరాత్రి**
**-శ్రీశైలంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు బ్రహ్మోత్సవాలు**
**-సీఎం చంద్రబాబుకు ఆహ్వానపత్రిక అందించిన శ్రీశైలం ఆలయ ఈవో**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఈ నెల 26న మహా శివరాత్రిని పురస్కరించుకుని సుప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. తాజాగా, శ్రీశైలం మల్లన్న బ్రహోత్సవాలకు రావాలంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆలయ కమిటీ ఆహ్వానించింది. శ్రీశైలం బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు నిర్వహించనున్నారు. ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబా బును కలిసిన శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం ఆలయ వేద పండితులు సీఎం చంద్రబాబుకు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ప్రసాదాన్ని అందించి వేదాశీర్వచనం పలికారు. సీఎంను కలిసిన వారిలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కూడా ఉన్నారు.

# మహా కుంభమేళాలో పాల్గొనడం జీవితకాలపు అనుభూతి: నారా బ్రాహ్మణి



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
మంత్రి నారా లోకేశ్, ఆయన అర్ధాంగి నారా బ్రాహ్మణి, తనయుడు నారా దేవాన్ష్ ఉత్తరప్రదేశ్ ప్రయాగరాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు హాజరయ్యారు. త్రివేణి సంగమం వద్ద షాహి స్నానఘట్టంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. సంప్రదాయబద్ధంగా గంగాదేవికి పూజలు చేసి, హారతి ఇచ్చారు. దీనిపై నారా బ్రాహ్మణి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. మహా కుంభమేళా-2025లో పాల్గొనడం జీవితకాలపు అనుభూతి అని అభివర్ణించారు. ప్రయాగరాజ్ లో పవిత్ర స్నానం ఆచరించామని వెల్లడించారు. ఈ మహిమాన్విత గడ్డపైకి తరలివచ్చిన కోట్లాది మంది సామూహిక విశ్వాసాల నుంచి తాను అద్భుతమైన దివ్య శక్తిని అనుభూతి చెందానని నారా బ్రాహ్మణి వివరించారు. ఈ మేరకు తమ కుంభమేళా పర్యటన ఫొటోలను కూడా ఆమె పంచుకున్నారు.



# ఉమా మహేశ్వరా ఉగ్రరూపం దాల్చాల్సిందే...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

"చట్టానికి కళ్ళు లేవు తమ్ముడున్యాయానికి ఇల్లు లేదు ఎప్పుడువాదమాడి గెలిచిందే వేదమటబుజువయ్యిందే ఇక్కడ సత్యమటపిల్లి ఎలుకల నడుమ ఎందుకు సాక్ష్యంఎలుకే పిల్లిని తిందని పెద్దల వాదం..గుడిసెలోన దొరికిందా సానిదటమేడలోని ఆట నాగరీకమటకూడు లేక ఒప్పుకుంటే నేరమటతప్పుతాగి విప్పుకుంటే నాట్యమట..అది నాట్యమటఒకరు ఎంచుకున్న దారి పెడదారిమార్గాలే వేరుగాని గమ్యం ఒకటేమార్గాలే వేరుగాని గమ్యం ఒకటే ఎవరు గెలిచినా గాని గెలుపు తల్లిదే..గెలుపు తల్లిదేఇక్కడున్నదొక్కటే కొట్టి బ్రతకడందొంగ దొరై తిరగడంచట్టానికి కళ్ళు లేవు తమ్ముడున్యాయానికి ఇల్లు లేదు ఎప్పుడు"అని ఓ సినిమా లో పాడిన అద్భుత మైన పాట ...అది పాట అని పాటగానే చూస్తే పపాదయ్యి పోవడం ఖాయం అన్నది నేటి పరిస్థితి చూసి అర్థం తెలుసుకోవాల్సి వస్తోంది. ఎందుకు ఇలా అనవల్సి వస్తుందని అంటే నేటి వర్తమాన కాల పరిస్థితి లో కాసుల కోసం అక్రమాలు చేస్తూ అసత్యపు,అబద్ధాల వాయిస్ లు అడిస్తున్న అద్భుతమైన ఆట పేదవాడి పాలిట శాపంగా పెద్దోడి పాలిట వరమై ఒకడికి కూడు దూరమైతే ఇంకొకడికి కడుపు నిండి కమ్మని మాటలు చెబుతూ కాలయాపన చేస్తున్న కలికాలపు మహిమలు కనిపిస్తున్నాయి." కఠినమయినది ధర్మం.. కన్ను లేనిది న్యాయంమనసు లేనిది చట్టం.. మనిషి జన్మకిది ఖర్మం..సత్యం కోసం.. హరిశ్చంద్రుడు సతీసతులనెడబాసినదీ..ఈ..ఈగర్భవతిని సీతమ్మను రాముడు.. కారడవికి పంపించినదీ..ఈ..ఈకన్న తల్లినే కాదని కర్ణుడు.. రాజత్యాగము చేసినదీ.." ఇలా ఓ సినిమాలో చెప్ప బడిన విదంగా ధర్మం అనేది ఎంత కఠినమైనది ఆయిన కసాయిల చేష్టలతో ధర్మానికి నేడు ఎంత కానీ కాలం దాపురించిందని భావించాల్సి వస్తుంది.

ఈ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందాలని భావిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నిర్మాణం కోసం కష్టపడుతూ బెజవాడ ను కూడా అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దాలని చూస్తుంటే కొన్ని అల్లరి మూకలు ప్రశాంత వాతావరణంను చెడగొడు తున్నాయి.మీడియా ముసుగు వేసుకుని చేస్తున్న అరచకాలు పట్టణ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా బెజవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో కొన్ని అరాచక శక్తులు మీడియా ముసుగు వేసుకుని చేస్తున్న దారుణాలు అన్ని ఇన్ని కావు. పోలీసు వ్యవస్థ నే కించపరుస్తున్నాయి. గతంలో ఎన్నో ప్రచారాలు చేయగా భవాని పురం సీఐ ఉమామహేశ్వరరావు ఈ అరాచక సక్తుల పై ఉక్కుపాదం మోపి బైన్డోవర్ కేసులు బనాయించడం జరిగింది. స్వయానా సిపి రాజశేఖర్ బాబు ఈ కేసుల విషయంలో చాలా సీరియస్ గా ఉన్న కొంత కాలం తరువాత కేసమంత ముక్క కూడా లెక్క లేని విదంగా ఆడవారి దన మాన హాని ప్రాణాలను హరించే విదంగా ఒక దోషి ఎన్నో అవమానకర పోస్టులు సోషియల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తుస్తున్న చూసి చూడనట్లు ఉండటం తో మళ్ళీ ఆ అరాచక శక్తులు పెట్రోగి పోతున్నాయి.

బైన్డోవర్ నిబంధనల ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా ఎటువంటి హానీ తలపెట్టిన అవసరమైతే అట్టి వారిని గ్రామ బహిష్కరణ కూడా చేసే ఆనవాయితీ ఉంది.కానీ ఇక్కడ యథేచ్ఛగా పోలీసులు ఉదయిస్తున్న గ్యాంగ్ చేతిలో కీలు బొమ్మలు అంటూ కొన్ని కథనాలు వస్తున్న ఆ ఉమామహేశ్వరుడు ఎందుకు మౌనంగా ఉన్నారు..సిపి ఎందుకు వీటిపై శ్రద్ధ చూపడం లేదంటే నిజంగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పోలీసులు ఇంత దిగజారి పోయారన్న అనుమానం ప్రజలనుండి వ్యక్తమవుతోంది. పోలీసులు మౌనం గ్యాంగ్ లకు ఆయుధం అయితే ఇక నాలుగో సింహం పరువు నదివేధిలో కి లాగుతుంటే డిజిపి సిపి లు ఈ అసత్యపు ప్రచారాన్ని అదుపు చేసి నిజా నిజాలు బైటికి తీయక పోతే భవిష్యత్ లో పోలీసు పరువు గంగ లో ఈ గ్యాంగ్ కలిపి వేయక పోతారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆ ఇద్దరి దగ్గర ఆధారాలు ఉన్నాయని వారే బాహటంగా చెబుతూ బహిరంగ విమర్శలు చేస్తూ బజారు మసనుషుల కోసం పోలీస్ పరువు బజారు కీడుస్తుంటే ఏమి పట్టనట్లు పోలీస్ వ్యవస్థ ఉంటే ఇవన్నీ యాదార్ధాలు అనుకొంటే ప్రజల్లో పోలీసన్నను పట్టించుకోకుండా ఉంటే ఈ ప్రజా స్వామ్యం ఏమవుతుందో అర్థం కానీ పరిస్థితి. చీమ చిటుక్కుమన్న కనిపెట్టె నిఘా వ్యవస్థలు నిద్ర పోతున్నాయ లేక నిద్ర పోతున్నట్టు నటిస్తున్నాయా లేక ఇవన్ని నిజాలేనని నిట్టూర్పుగా ఉన్నాయా అనేది అర్థం కావడం లేదు. ఉమామహేశ్వరా మీ ఉగ్రరూపం దాల్చాక పోతే మీ ఉనికినే ప్రశ్నర్థకం చేస్తారేమో ఆలోచించండి ఆపై అంతా మీ ఇష్టం..

# నా తండ్రి నాకు కాదు తెలంగాణకు హీరో: కెటిఆర్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-



తన తండ్రి తనకే కాదు తెలంగాణకు హీరో అని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ ప్రశంసించారు. ప్రతి తండ్రి పిల్లలకు హీరోనని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుట్ల చంద్రశేఖర్ జన్మదిన సందర్భంగా కెసిఆర్ కు కెటిఆర్ తన ఎక్స్ లో శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ భవన్ లో మీడియాతో కెటిఆర్ మాట్లాడారు. కెసిఆర్ వ్యక్తిగత జీవితం పక్కన పెట్టి తెలంగాణ సాధించారని కొనియాడారు. కెసిఆర్ వారసత్వానికి అర్హుడిగా ఉండేందుకు ప్రతిక్షణం కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు.

# పులి సంచారం పై కరపత్రాల విడుదల

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



లింగాల మండలంలోని పలు గ్రామాలలో పులి సంచరిస్తున్న వార్త కథనాల మేరకు ఫారెస్ట్ అధికారులు కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. పులుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను కరపత్రాలలో వెల్లడించారు. ఆ కరపత్రాలలోని జాగ్రత్తలు వాటి వివరాలుఇలా ఉన్నాయిచిరుత పులి లేత పసుపు పచ్చ నుండి బంగారు వర్ణంలో ఉండి స్పష్టమైన నల్లటి మచ్చలు కలిగి ఉండును. చిరుత పులులు మనుష్యుల వలన భయంతో సాధ్యమైనంతవరకు మనుష్యులను తప్పించుకొని తిరుగుతాయి. చిరుత పులులకు కుక్కలు, మేకలు ఇష్టమైన ఆహారం గ్రామాలలో చెత్త కుప్పలు లేకుండా చూడవలెను. చెత్త కుప్పల వలన కుక్కలు, మేకలు పందులు ఆకర్షింశబడి, అవి తిరిగి చిరుతపులులను ఆకర్షిస్తాయి. మీరు చిరుతపులిని చూసినప్పుడు జాగ్రత్తగా ప్రక్కకు తప్పుకొనవలెను. చిరుతపులిని ఎప్పుడు తరమ రాదు. ఆధారం లేని పుకార్లు లేవదీయరాద%

# వైభవంగా శ్రీ రంగనాథుని రథోత్సవంజన సంద్రమైన తేరు తిరణాల ఆకట్టుకున్న చెక్కభజనలు

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలో రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీదేవి భూదేవి సమేతం శ్రీ రంగనాథ స్వామి రథోత్సవం ( తేరు తిరణాల) వైభవంగా సాగింది. ఈ సందర్భం గా రంగనాథ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథునికి ప్ర త్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు. అనంతరం రథంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహా లను ఉంచి పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులను తీర్చుకు న్నారు. అనంతరం రథయాత్ర అక్కడి నుంచి పాతగంగిరెడ్డి ఆసుపత్రి, ము త్యాలవారివీధి, మసీదు వీధి, బంగారు అంగళ్ల మీదుగా తిరిగి పూలంగళ్ల సర్కిల్ వరకు రథోత్సవం సాగింది. భక్తులు శ్రీ రంగ రంగా గోవింద నామస్మరణలతో ఆయా ప్రాంతాలు మార్మోగాయి. ఈ రథోత్సవంలో దేవతల వేషాదరణ, గురువులు అంకన్న అమర్నా థ్ బృందం చేపట్టిన చెక్కభజనలు అలరించాయి. చాలా సంవత్సరాలుగా పులివెందుల తేరు తిరణాల అంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది అందు కే పులివెందుల తేరు తిరునాళ్లకు పులివెందుల చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాక దూరప్రాంతాల నుంచి రథోత్సవంలో పాల్గొని స్వామి వారిని మొక్కులు తీర్చుకుంటారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి. ఎస్. పి మురళి నాయక్ ఆదేశాల మేరకు అర్బన్ సీఐ నరసింహు లు,రూరల్ సీఐ రమణ లు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# బురదజల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోం...
## - మండల టిడిపి ఎస్సీ సెల్ కన్వీనర్ పాలచర్ల ముత్యాలప్ప

ప్రజాభూమి ,రాప్తాడు



కూటమి ప్రభుత్వం వచ్చాక రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంటే నియోజకవర్గం ప్రజలను పక్కదో పట్టించడానికి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు అని మండల టిడిపి ఎస్సీ సెల్ కన్వీనర్ పాలచర్ల ముత్యాలప్ప అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ గత ఐదు సంవత్సరంలో అభివృద్ధి శూన్యంగా మిగిలిందని ఇంకొకసారి కూటమి ప్రభుత్వం పైన గాని ఎమ్మెల్యే పరిటాల సునీత పైనగాని అవాకులు చవాకులు చేస్తే చూస్తూ ఊరుకోమని మండిపడ్డారు .

# శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎస్పీని ఆహ్వానించిన చైర్మన్.

ప్రజా భూమి, లేపాక్షి:




లేపాక్షి వీరభద్రాలయంలో ఈనెల 25 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్నను వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆహ్వానించారు. ఈ ఏడాది జరిగే శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పర్యాటకులు ,భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని శాంతి భద్రతల కోసం అదనపు పోలీసు బలగాలని ఏర్పాటు చేయాలని ఎస్పీని కోరారు. అందుకు స్పందించిన ఎస్పీ శివరాత్రి బ్రహ్మోత్సవాలు పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అదనపు బలగాలను పంపుతానని పేర్కొన్నారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ ను ఉత్సవాలకు ఆహ్వానించారు. పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ ను శివరాత్రి ఉత్సవాలకు రావాలని కోరారు. అదేవిధంగా హిందూపురం డి.ఎస్.పి మహేష్, రూరల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్రను లేపాక్షి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, శివరాత్రి ఉత్సవాల్లో జాగారం రోజున రాత్రి ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బ్రహ్మ రథోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో రావాలని కోరారు.

# ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి
## -కమిషనర్ కు విన్నవించిన కార్మిక నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులు కమిషనర్ చాంబర్ ముందు ఆందోళన చేసి, వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ సంఘం శ్రీనివాసులుకు అందజేశారు. పురపాలక సంఘంలో శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు అమలు చేస్తున్న ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అయితే ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకుండా వారికి వేతనాలు నేరుగా పురపాలక సంఘమే అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులకు వర్తింపజేయాలని, ఈ నెల 17వ తేదీ నుంచి మార్చి ఆరవ తేదీ వరకు దశల వారీగా ఉద్యమాలను చేపడుతున్నట్లు కమిషనర్ కు వివరించారు. ఈ ఉద్యమాల్లో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ముత్యాలప్ప, సురేష్, రంజాని, సుబ్రహ్మణ్యం, నరేష్, మంజుళ, నేతాజీ, శంకర్, ఆది తదితరులు పాల్గొన్నారు.

# కాల గర్భంలో కలిసిపోవాలా? చరిత్రలో మిగిలిపోవాలా?

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం



అభివృద్ధి కేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి రమణ మాట్లాడుతూ పుట్టుక ఎలా ఉన్నా, చావు గంభీరంగా ఉండాలన్నారు. రాజకీయం స్వార్ధం,సంపాదన కాదు, ఒక సేవా మార్గం. అలాంటప్పుడు రాజకీయ నాయకుడు కాలగర్భంలో కలిసిపోవాలో, చరిత్రలో మిగిలిపోవాలో, వారికి ఉండాల్సింది పెట్టుడు బుద్ధా, (ఎవరో కల్పిస్తే వచ్చే బుద్ధి) పుట్టుడు బుద్ధో(పుట్టుకతో వచ్చే బుద్ధి) తేల్చుకోవాలి. మొదటగా రాజకీయాల్లోకి వచ్చినప్పుడు జనమేరా అన్నిటికీ మూలం అంటారు. ఆ తరువాత ధనమేరా అన్నిటికి మూలం అనడం పరిపాటిగా మారింది. ఒకప్పుడు శ్రీశ్రీ గారు అగ్గిపుల్ల, కుక్కపిల్ల, సబ్బుబిళ్ళ కవితకు ఏది అనర్హం కాదు అని అంటే, నేడు రాజకీయ నాయకుడు గెలవడానికి లిక్కర్, కుక్కర్, క్లిక్కర్ అంటూ అలవి గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వస్తున్నారు. అవినీతి డబ్బుకు మించిన పౌష్టికాహారం లేదని, అది ఎంత తిన్నా ఈజీగా అరిగిపోతుంది అంటున్నారు. తిన్న తిండి అరగకపోతే ఆ న ా ం ఎ (తి క ి పోవచ్చు,తిన్న డబ్బు అరగకపోతే మహా అయితే జైలుకి పోతాం, లేకుంటే పదవి పోతుంది, అంతేకానీ సంపాదించకుండా ఎంతకాలం పదవి ఉన్నా వ్యర్థం అని చెబుతున్నారు. పూర్వానికి ఒక కవి ఆడువారి మాటలకు అర్థాలే వేరులే అంటే, నేటి రాజకీయ నాయకుల మాటలకి అర్థాలు వేరు. ఎన్నికల బహిరంగ సభలలో నువ్వెంత అంటే నువ్వెంత అని తిట్టుకోవడం అంటే, నేను ఇంతకు అమ్ముడు పోతున్నాను, నువ్వు ఎంతకు అమ్ముడు పోతున్నావని అర్థం. అందుకే దేశం పేద కావచ్చు, కానీ నాయకులు మాత్రం ఎట్టి పరిస్థితులలోనూ పేదవాళ్లు కాదు. ఎందుకంటే కుంభకోణాల్లో ఒకరిని మించి ఒకరు రాటుదేలుతున్నారు. అందుకే నినాదాలు మారి పోతున్నాయి, ఒకప్పుడు "ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" అంటే, నేడు అక్రమార్కులారా ఏకంకండి అందరం కలిసి పోరాడితే పోయేదేమీ లేదు, ఒకవేళ అధికారం దక్కితే పోయేవి సంకెళ్ళే, దక్కకపోతే ఇకపై దోచుకోవాల్సిన డబ్బే, కానీ ఇప్పటికే దోచుకుని దాచుకున్న డబ్బు కాదుగా? అని పిలిపిస్తున్నారు. ఇందులో దేశభక్తి ఎక్కడ? ఇదే నేటి రాజకీయం. ఇప్పుడు చెప్పండి రాజకీయం జనం కోసమా? ధనం కోసమా? రాజకీయాలలో ఎవరు ఉండాలి, ఎవరు ఉండకూడదు.

# పారిశుద్ధ్య కార్మికులు సమయపాలన పాటించాలి
## -పట్టణాన్ని సుందరంగా ఉంచడమే ధ్యేయం
## -నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు
## -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశయమని, అందుకు అనుగుణంగానే అధికారులు, కార్మికులు పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం తెల్లవారుజామున నాలుగో డివిజన్ లో చైర్మన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికుల హాజరు పట్టికను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హిందూపురం పట్టణ వ్యాప్తంగా మెరుగైన పారిశుధ్య పనులు ఉండాలన్నారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా పారిశుద్ధ కార్మికులు న ా వ ం య ా ం పా ల న పాటించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ గ్యాంగ్ వరకు (పా ర ం భి ం చా ల ని సచివాలయ కార్యదర్శులు, మున్సిపల్ మేస్త్రీలు, శానిటరీ ఇన్స్ పెక్టర్ లను ఆదేశించారు. అన్ని వార్డులు సుందరంగా ఉండాలని, ఎక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరించిన సహించేది లేదన్నారు. తాను మున్సిపల్ అధికారులతో కలిసి అన్ని వార్డుల్లోనూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్యం లోపించినట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే సంబంధిత కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్యవిభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జ్ఞాన జ్యోతి శిక్షణ-మండల విద్యాశాఖ అధికారి గంగప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంతోపాటు రూరల్ మండలాల్లో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లకు మంగళవారం నుండి ఆరు రోజులపాటు ఎంజీఎం పాఠశాలలో జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప తెలిపారు. సోమవారం ఈ అంశంపై ఎంఈఓ కార్యాలయంలో ఐసిడిఎస్ ఇంచార్జ్ సిడిపిఓ శాంత, సూపర్ వైజర్ల ఎంఈఓ గంగప్ప సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిపీ వన్, పి పి టూ, సమగ్ర అభివృద్ధి అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంద న్నారు. దీంతోపాటు విద్యార్థులకు మాతృభాష, ఆంగ్ల భాష, గణితంలో ఏ విధంగా బోధించాలో అంగన్వాడీలకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, అంగన్వాడీలు తప్పకుండా శిక్షణకు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో రీసెర్స్ పర్సన్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు జయమ్మ, శ్రీనివాసులు, జనార్ధన్, హరి ప్రసాద్, అనిత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల మద్దతుతో కూటమి అభ్యర్థి రాజశేఖర్ విజయం ఖాయం
## శాసనసభ్యులు వనమాడి కొండబాబు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



విజ్ఞులైన పట్టభద్రుల మద్దతుతో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం ఖాయమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు సోమవారం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు పలు కార్యాలయాల నందు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను బలపరచాలని కోరుతూ కరపత్రాలను అందించి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ పట్టభద్రుల ఓట్లును అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో కృషి చేస్తున్నారని, విద్యావంతులు మేధావి వర్గాలు సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఇచ్చారని, అదే ఒరవడిని ఉమ్మడి ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొనసాగించాలని కోరారు. నిరుద్యోగ నిర్మూలన, విద్యారంగం పటిష్టత, ఉద్యోగ అవకాశాలు కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి (ప బ. ా ం త్వా ా ని కి పట్టభద్రులంతా అండగా ఉండాలని కోరారు. ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా తమ విలువైన ఓటును ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, ఒమ్మి బాలాజీ, తుమ్మల రమేష్, చింతలపూడి రవి, పసుపులేటి వెంకటేశ్వరరావు, కోనాడ ప్రకాష్, అమలకంటి బలరాం, పొంగా బుజ్జి, బంగారు సత్యనారాయణ, కోడూరు పెద్ద, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి గోదావరి జిల్లాల ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గా ఎన్నికైన పృథ్వీరాజ్.
## పృథ్వీరాజ్, కోలా శ్రీహర్రావు జేవి రమణను ఘనంగా సన్మానించిన కాకినాడ బార్ అసోసియేషన్.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఇండియన్ లాయర్స్ అసోసియేషన్( ఐఎల్ఏ ) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కాకినాడ బార్ అసోసియేషన్ న్యాయవాది టీ పృథ్వీరాజ్, ఉపాధ్యక్షుడు కోలా శ్రీహరి రావు ట్రెజరర్ జేవి రమణ లను కాకినాడ బార్ అసోసియేషన్ హాల్లో సోమవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తూంటి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేం దుకు ఐ ఎల్ ఏ చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి చెక్క శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించేందుకు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు . బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పేపకాయల రామకృష్ణ మాట్లాడుతూ ఐ ఎల్ ఏ సామాజిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే కాకుండా చట్టాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన అశోక్కుమార్ ను కూడా బార్ అసోసియేషన్ సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ ఏ రాష్ట్ర కార్యదర్శి వడ్డీ శ్రీనివాస్ బాబు సీనియర్ న్యాయవాదులు అవసరాల నాగరాజు వార రాజబాబు కంబాల శ్రీధర్ డియల్ నరసింహారావు పేద గాడి వెంకట రమణ యనమల రామం , సయ్యద్ సాలార్, మంగా వెంకట శివరామకృష్ణ అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# సర్వేలపై మున్సిపల్ కమిషనర్లు, సిబ్బందికి శిక్షణ
## కమిషనర్ భావన ఆదేశాల మేరకు అసిస్టెంట్ కలెక్టర్, ఏడీసీ ఆధ్వర్యంలో నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లాలో ఉన్న అన్ని మున్సిపాలిటీల్లోని సచివాలయాల పరిధిలో పూర్తి చేయాల్సిన ఆరు సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ఎస్ భావన, కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈ, మిస్సింగ్ సిటిజన్స్ ఇన్ హౌస్‌హోల్డ్స్, జియో ట్యాగింగ్, నాన్ రెసిడెన్సీ ఇన్ ఏపీ, చిల్డ్రన్స్ విత్‌వుట్ ఆధార్, డెత్ ఆడిట్ ఇలా పలు సర్వేలను పూర్తి చేయడంలో కాకినాడ నగరపాలక సంస్థ ముందంజలో ఉండగా.. కాకినాడ జిల్లాలోని పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం, తుని, గొల్లప్రోలు తదితర మున్సిపాలిటీలు వెనుకబడ్డాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశాల మేరకు కాకినాడ కమిషనర్ భావన ఐఏఎస్ సూచనలతో ఆయా మున్సిపాలిటీ పరిధిలోని కమిషనర్లు, నోడల్ ఆఫీసర్లు, సచివాలయాల సిబ్బందికి శిక్షణను కాకినాడ నగరపాలక సంస్థ స్మార్ట్ సిటీ కార్యాలయంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ఎస్ భావన అధ్యక్షత సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించారు. సర్వేలను సకాలంలో పూర్తి చేయకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలను సకాలంలో పూర్తి చేయగలిగితేనే ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఆర్వో శైలజ, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాశక్తి విలేకరిపై దాడి నిరసిస్తూ ఎమ్మార్వోకు వినతిపత్రం

ప్రజాభూమి, కామవరపుకోట



పార్వతీపురం మన్యం జిల్లాలోని మన్నవ మండల ప్రజాశక్తి విలేకరిపై ఓ పార్టీ నాయకుడి దాడికి నిరసనగా కామవరపుకోట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో జీ ఎలీషాకు మండల విలేకర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు మధ్య వారధిగా ఉంటూ సమస్యలను వెలుగులోకి తెచ్చే విలేకరులపై దాడులు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. ఎమ్మార్వో ఎలీషా మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్‌గా పనిచేసే విలేకర్లపై దాడి చేయడం సరికాదని ఖండించారు. కార్యక్రమంలో మండలంలోని విలేకర్లు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ అందజేత

ప్రజా భూమి, జీలుగుమిల్లి



మహిళలు తన కాళ్ళ మీద తన నిలబడడానికి కుటుంబానికి ఆసరా ఉండటానికి కుట్టు మిషన్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చాత్రాతి ప్రసాద్ అన్నారు. జీలుగుమిల్లి మండలం, జీలుగుమిల్లి మరియు దర్భ గూడెం గ్రామాలలో తపన ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ నేర్చుకున్నటువంటి మహిళలకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చాత్రాతి ప్రసాద్ మండల కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి , కంచర్ల పాండురంగారావు తపన ఫౌండేషన్ ప్రతినిధులు శివ గణేష్ ,లక్ష్మణ్, సాయి శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాదంలో పొగాకు బేరను దగ్ధం

ప్రజా భూమి, జీలుగుమిల్లి

ప్రమాదవశాత్తు పొగాకు బేరనులో నిప్పు అంటుకొని పొగాకు బేర్ ని కూడా దగ్ధమైందని స్థానికులు తెలిపారు.జీలుగుమిల్లిలో కొప్పుల ప్రసాద్ అనే రైతుకి చెందిన పొగాకు బ్యారన్ దగ్ధంఅయినట్లు చెప్పారు.పొగాకు క్యూరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు చెలరేగి అగ్నికి ఆహుతి అయిన పొగాకు పూర్తిగా ఆహుతైనట్లు తెలిపారు.ఘటన స్థలానికి జంగారెడ్డి గూడెం కు చెందిన ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేసిన చెప్పారు.సుమారు మూడు నుండి నాలుగు లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు స్థానికులు అంచనా వేశారు.

## 23న రెండు సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీల విలీనం

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ జిల్లా కమిటీ సెక్రటేరియట్ సభ్యుడు ధర్మల సురేష్.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



ఈనెల 23వ తేదీన సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీలు విలీనం కానున్నట్లు సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కమిటీ సెక్రటేరియట్ సభ్యుడు ధర్మన సురేష్ తెలిపారు. బుట్టాయగూడెం లోని న్యూడెమొక్రసీ పార్టీ కార్యాలయం కామ్రేడ్ రామ నరసయ్య భవనం వద్ద ఈనెల 23న విజయవాడలో జరిగే రెండు న్యూ డెమొక్రసీ పార్టీల విలీనసభ గోడపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మల సురేష్ మాట్లాడుతూ, ఈనెల 23 వ తేదీన విజయవాడలో సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీలు 2 విప్లవ సంస్థలు ఒక్కటి కానున్నాయని, రెండు పార్టీలు ఒక్కటిగా కలవటం వలన పార్టీ శ్రేణుల్లో పునరుత్తేజాన్ని కలిగిస్తోంది అన్నారు. రెండు పార్టీల తాజా విలీనం ఒక రాజకీయ ఆవశ్యకతకు కార్యరూపాన్ని ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి పాల్గొని రెండు పార్టీల విలీన సభను జయప్రద చేయాలని అన్నారు. కార్యక్రమంలో కారం రాగవ, తగరం బాబురావు, ధర్మరాజు, మడకం శాంతి కుమారి, రాజమ్మ, కట్టం వెంకటేశు, ఊరికే వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీల ధర్నా

ప్రజాభూమి,బుట్టాయగూడెం.




రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. బుట్టాయిగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సోమవారం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం సమస్యల పరిష్కారం కోరుతూ సిడిపిఓ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కె.పుష్ప మాట్లాడుతూ రాష్ట్రంలోని గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు, అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలందిస్తున్నారని అన్నారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి కేంద్రాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని , వేతనాలను పెంచాలని కోరారు. అంతేకాకుండా అంగన్వాడి మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్పు కోసం జీవో ఇవ్వాలని కోరారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని , సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న సెంటర్ అద్దెలు,టిఏ బిల్లులు వెంటనే ఇవ్వాలని , అన్ని యాప్లు కలిపి ఒకే యాప్ గా మార్పు చేయాలని . మెనూ చార్జీలు పెంచి,ఉచిత గ్యాస్ సరిపడా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోని కృపామణి , టి.రామలక్ష్మి, భూదేవి, సుధ, వసుంధర, పార్వతి, వాణి, మంగతాయారు, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



పాత్రికేయులు పై దాడులకు కఠిన చర్యలు చేపట్టాలని బుట్టాయగూడెం మండల పాత్రికేయులు డిమాండ్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంకు చెందిన ప్రజాభూమి పాత్రికేయుడు ఎం. రామారావుపై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం స్థానిక తహసిల్దార్ వివి.చలపతిరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ సమాజంలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ,, నిస్వార్ధంగా సామాజిక సేవ చేస్తున్న పాత్రికేయులుపై దాడులు సభ్య సమాజానికి సిగ్గుచేటు అని అన్నారు. ప్రజాశక్తి పాత్రికేయుడు రామారావుపై ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు దాడి చేయడం, చంపుతానని బెదిరించడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సంఘటనకు కారణమైన వారిపై, విచారణ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు అందుగుల నానాజీ, కట్టా మధు సుందరబాబు, గంజి మధు, నిట్టా రవి, నూకల కాంతినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎటువంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా ఏర్పాట్లు చేయాలి

**పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష.**

ప్రజాభూమి,బుట్టాయగూడెం.పట్టిసం



(పట్టిసీమ) మహాశివరాత్రి ఉత్సవాలలో సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, చక్కని దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 26న పట్టిసీమలో జరుగు శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి , జిల్లా జాయింట్ కలెక్టర్ పి. దాత్రి రెడ్డి తో కలిసి సోమవారం పట్టిసం రివర్ ఇన్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టిసీమలో ఈనెల 25 నుండి 27వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా నిర్వహించేందుకు శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, క్యూ లైన్లలో భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరితగతిన దర్శనం కలిగేలా క్యూ లైన్లు నిర్వహించాలన్నారు. భక్తుల మనోభావాలకు తగిన రీతిలో ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ముఖ్యంగా క్యూ లైన్లలో తొక్కిసలాట జరగకుండా క్యూ లైన్ల నిర్వహణకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయం వద్ద, ప్రధాన రహదారుల్లో రాకపోకలకు అంతరాయం కలుగకుండా, తొక్కిసలాట జరుగకుండా ట్రాఫిక్ నియంత్రణ, బారికేడ్ల ఏర్పాటు చేపట్టాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో పారిశుధ్య పనులను ప్రాధాన్యతతో నిర్వహించాలని, భక్తుల రద్దీకి తగ్గట్టుగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అలాగే త్రాగునీరు, ప్రథమ చికిత్స శిబిరాలు, ముఖ్యంగా గోదావరి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన రక్షణ ఏర్పాట్లు చేపట్టాల న్నారు. భక్తులు స్నానం ఆచరించే , గోదావరి వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. భక్తుల కొరకు తాత్కాలిక మరుగుదొడ్లు, స్త్రీలు బట్టలు మార్చుకునే గదులు, చలవ పందిళ్లు, రాత్రి పూట ఆలయ ప్రాంగణాల్లో విద్యుత్ దీపాలు, భక్తులకు వివిధ సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలు, సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఈ ఉత్సవాలకు వివిధ జిల్లాల నుండి పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా, భక్తుల సంఖ్యకు అనుగుణంగా వివిధ డిపోల ద్వారా ఆర్టీసీబస్సులు నడపాలన్నారు. , త్రాగునీరుకు హ్యాండ్ పంపులు, విద్యుత్తుకు ఎటువంటి అంతరాయం కలగకుండా జనరేటర్లు ఏర్పాటు చేయాలనీ, , ఈ ఉత్సవాల సమయంలో మద్యం అమ్మకాలు జరగకుండా షాపులు తప్పనిసరిగా మూసివేయాలన్నారు. వాహనాల పార్కింగ్ కు ప్రత్యేక ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు. నదీ స్నానం ఘాట్లు, పిండ ప్రధానం ఘాట్లు, మహిళల స్నానాల ఘాట్లకు మార్గాలు తెలియజేసే బోర్డులు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులను నదిని దాటించే సమయంలో ఫెర్రీ వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో సహాయం అందించేందుకు గాను గోదావరి నది వెంబడి 108 వాహనాలు, వైద్య కేంద్రాలు, మోటారు బోట్లు, గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. మూడు రోజులలో గోదావరి నదిలో భక్తులను తరలించేందుకు భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని పంట్లు, లాంచీలను ఏర్పాటు చేయాలనీ, వాటి సామర్థ్యానికి మించి ప్రజలను ఎక్కించకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా త్రాగునీటి ఎక్కడా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు పట్టిసీమ ఆలయంలో క్యూ లైన్లు, తదితర ఏర్పాట్లను కలెక్టర్, జేసీ పరిశీలించారు. జంగారెడ్డిగూడెం ఆర్డీఓ వెంకటరమణ, డిపిఓ అనురాధ, డీ ఎస్పీ వెంకటేశ్వరరావు, ఆలయధర్మకర్త మండలి ఛైర్మన్ కుంచనచర్ల జగన్నాధరావు, ఆలయ కమిటీ సభ్యులు వీరభద్రరావు, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ రంగారావు, ఆలయ ఈఓ చాగంటి సురేష్, సర్పంచ్ శ్రీరామమూర్తి, తహసీల్దార్ , ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలలో జిమాల్స్ ఏర్పాటు!

**కాలానుగుణంగా ప్రతి మండలంలో జి మాల్స్ ఏర్పాటు!**
**యువతి యువకులకు ప్రాధాన్యత!**
**ప్రముఖ కాంట్రాక్టర్ - గోరుముచ్చు గోపాల్ యాదవ్!**






ప్రజా భూమి, కామవరపుకోట

కాలనుగుణంగా వస్తున్న మార్పులకు ప్రతి మండలంలో జి మాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గోరుముచ్చు గోపాల్ యాదవ్ అన్నారు. గత సంవత్సరం డిసెంబర్ 22వ తేదీన పోతే పల్లి అడ్డరోడ్డు వద్ద 500 చదరపు అడుగులు జి మాల్స్ ఏర్పాటు చేసి అందరి మన్నలు పొందామని ఆయన అన్నారు. కామవరపుకోటలో ఏలూరు జంగారెడ్డిగూడెం ఎస్ సి హెచ్ 44 ఆనుకొని 50 వేల చదరపు అడుగులలో బహుళ అంతస్తుల నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 28వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో మరో జీమాల్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.ఏలూరు జిల్లా కామవరపుకోటలోని కంఠమనేని వారి గూడెం చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త వైసిపి రాష్ట్ర నాయకులు గోరుముచ్చు గోపాల్ యాదవ్ నిర్మాణ సారథ్యంలో నేడు చెక్ పోస్ట్ సెంటర్ వద్ద జి సెంట్రల్ షాపింగ్ మాల్ కు శంకుస్థాపన చేశారు. రూరల్ డెవలప్మెంట్ వృద్ధి చెందటానికి, నిరుద్యోగ యువతీ యువతలకు ఉపాధి కల్పించడానికి ఈ షాపింగ్ మాల్ నిర్మాణం



చేపడుతున్నామని తెలిపారు. ఈ జి సెంట్రల్ షాపింగ్ మాల్ కామవరపుకోటలోనే నిర్మాణం చేపట్టడం వల్ల సుమారు 200 మందికి నిరుద్యోగ యువతీ యువతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చునని ఆయన తెలియజేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో అన్ని పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. చింతలపూడి ఏఎంసీ మాజీ ఛైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, ఎత్తిపోతల మాజీ ఛైర్మన్ కంటమనేని సత్యనారాయణ, చింతలపూడి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు, జడ్పిటిసి కడిమి రమేష్, వైఎస్ఆర్సిపి కన్వీనర్ మిడతా రమేష్ , భారతీయ కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా ఎస్ ఆర్ ఆర్ ఎల్ ఎస్ ఎన్ రాజు, సభ్యులుపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ మేడూరి రంగ బాబు, నెక్కలపూడి సూర్యనారాయణ, అభ్యుదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఒంటిపల్లి విజయ్ కృష్ణ, సొసైటీ మాజీ అధ్యక్షులు మారంపూడి సత్యనారాయణ, టిడిపి జిల్లా రైతు ఉపాధ్యక్షులు మద్ది పోటి నాగేశ్వరరావు, మ్యాంగో బిజినెస్ వ్యాపారవేత్త గంట నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు వలి, యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాశక్తి విలేకరిపై దాడి చేసిన టిడిపి నాయకుడు వేణుగోపాల్ పై చర్యలు తీసుకోవాలి

**- జర్నలిస్టుల ఆధ్వర్యంలో భీమవరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేత**

ప్రజా భూమి భీమవరం



పత్రిక స్వేచ్ఛను కాలరాస్తూ, పార్వతీపురం జిల్లా మక్కువ మండలం ప్రజాశక్తి విలేఖరి మల్వాడ రామారావు పై దాడి చేసి చంపేస్తానని బెదిరించిన టిడిపి నాయకుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు పై కఠిన చర్యలు తీసుకోవాలని భీమవరం మీడియా ప్రతినిధుల బృందం డిమాండ్ చేసింది. సోమవారం భీమవరం విలేకరులు యూనియన్ సంఘాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి ఆర్డీఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ పత్రికలు గుండా రామకృష్ణ, వేగిరాజు రాధాకృష్ణన్ రాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్నికల నిబంధనల ప్రకారం రాజకీయనాయకి ఫోటోలు గాని ఫ్లెక్సీలు గాని ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఎక్కడ కనిపించకూడదని, అయితే టిడిపి నాయకులు ఫ్లెక్సీ తొలగించలేదు అనే విషయాన్ని ప్రజాశక్తి విలేఖరి ప్రచురించడం పై టిడిపి నాయకుడు దాడి చేయడం చంపేస్తానని బెదిరించడం వీధి రౌడీలా వ్యవహరించడం పై వారి మండి పడ్డారు. తక్షణమే విలేకరిపై దాడి చేసిన వేణుగోపాల్ నాయుడు పై పార్టీ అధిష్టానంతో పాటు పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తారు. అలాగే భవిష్యత్తులో ఎక్కడ విలేకరులపై ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి విలేకరి గూడూరి. నాగరాజు, ఉండు నరేష్, స్వతంత్ర టీవీ మూర్తి, మీ సాక్షి విలేకరి అన్నవరం, ఏబీఎన్ వర్మ, వశిష్ట టుడే తాతారావు, గోదావరి తరంగిణి సత్య నారాయణ, ప్రైమ్ నైన్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ ప్రసాద్, ఆదిత్య బాబి, సాక్షి టీవీ రవి, ఆంధ్రజ్యోతి లింగమూర్తి, 6 టీవీ స్టాఫ్ రిపోర్టర్ ఆది, కెమెరామెన్ ఆదిత్య, బి ఎస్ ఆర్ టీవీ రిపోర్టర్ బ్రహ్మేంద్ర, సాయి గోదావరి రిపోర్టర్ సాయిబాబా , టీవీ9 రిపోర్టర్ శ్రీనివాస్ , ఫోర్ సైడ్స్ టీవీ హనుమంతరావు,మెగా న్యూస్ ప్రసన్న, పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు తహసిల్దార్ తక్షణ సహాయం

ప్రజాభూమి,,బుట్టాయగూడెం



మండలంలోని అంతర్వేది గూడెం కు చెందిన అగ్ని ప్రమాద బాధితులకు స్థానిక తహసిల్దార్ పీవీ.చలపతిరావు తక్షణ సహాయం అందించారు. ఈనెల 15వ తేదీన సాయంత్రం సుమారు 4 గం. ల సమయంలో బుట్టాయగూడెం మండలం, అంతర్వేదిగూడెం గ్రామానికి చెందిన చోడెం రాంపండుకు చెందిన తాటాకిల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదానికి గురి అయ్యి పూర్తిగా కాలిపోయినది. సదరు అగ్ని ప్రమాదంలో రాంపండు కుటుంబానికి చెందిన అన్ని వస్తువులు కాలిపోయినవి. ప్రమాద సమయంలో రాంపండు భార్యతో సహా కూలీ పనికి వెళ్లి ఉండడంతో ఇంటిలోని ఏ వస్తువులను బయటకు తీసి, కాపాడుకోలేక పోయారు. ఈఅగ్ని ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం, పశు నష్టం జరిగి యుండలేదని తెలిపారు. సుమారు 2 లక్షల రూపాయల ఆస్థి నష్టం జరిగినదని, అగ్ని ప్రమాద బాధితులకు బియ్యం, పప్పు, నూనె, పంచదార, కూరగాయలు ఇతర నిత్యావసర వస్తువులను తహసిల్దార్ చలపతిరావు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది అందించారు. రాంపండు కుటుంబానికి అంతర్వేదిగూడెం గ్రామంలో గల కమ్యూనిటీ హాల్ నందు తాత్కాలిక బస ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## విలేకరులు జరా జాగ్రత్త

**కాకినాడ జిల్లాలో బర్డ్ ఫ్లోర్ పడిన కోళ్ల ఫారం కి సంబంధించిన వార్తలు కవర్ చేయాలంటే ముందుగా పశుసంవర్ధక శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలి.**

**కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముఖన్ సగిలి**



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లాలో బర్డ్ ఫ్లూ బారిన పడిన కోళ్ల ఫారం కు సంబంధించి వార్తలు కవర్ చేసే నిమిత్తం ఎటువంటి ప్రీకాషన్స్ తీసుకోకుండా కొంతమంది మీడియా వారు కోళ్ల ఫార్మ్ కు వెళ్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. ఎవరైనా మీడియా వారు బర్డ్స్ ఫ్లూ సోకిన కోళ్ల ఫామ్ వార్తలు కవర్ చేయడానికి వెళ్లాలనుకుంటే పశుసంవర్ధక శాఖ అధికారులు, సమాచార శాఖ అధికారులు అనుమతి తీసుకుని తగు సూచనలు , జాగ్రత్తలు తీసుకొని కోళ్ల పామ్ కు వార్తలను కవర్ చేయడానికి వెళ్లాలని , జాగ్రత్తలు తీసుకోకుండా వెళ్లినట్లయితే మిగిలిన కోళ్లకు కూడా ఇన్ఫెక్షన్ వ్యాపించే అవకాశం ఉందని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని మీడియా వారు గమనించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## అంగనవాడి కార్యకర్తలకు లింగంపర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ప్లాట్ ప్రోగ్రాం పై శిక్షణ తరగతులు

**ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్,సమగ్ర శిక్ష మరియు స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు నిర్వహిస్తున్న సపోర్టింగ్ ఆంధ్రస్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ (స్లాట్ ) ప్రోగ్రాం 120 రోజుల జ్ఞాన జ్యోతి సర్టిఫికెట్స్ కోర్స్ ట్రైనింగ్ అంగన్వాడి టీచర్స్ కి ప్రీస్కూల్ బలోపేతం చేయడానికి లింగంపర్తి హై స్కూల్లో ఆరు రోజుల ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో ఎంపిక చేసిన 1344 ఉన్నత పాఠశాలలో నిర్వహించబడును. మొదటి స్పెల్ 18 తేది నుండి 20 తేది వరకు రెండవ స్పెల్ ఫిబ్రవరి 22తేది నుంచి 24 తేది 25 తేది వరకు నిర్వహించబడునుఏలేశ్వరం మండలం నందు అంగన్వాడి కార్యకర్తలు అందరకి లింగంపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు.

## ఇర్రి పాకలో శివ కేశవుల దర్శనం చేసుకున్న తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట





జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం ఇరిపాక గ్రామం లో ఏలేరు నదీ తీరాన జగ్గంపేట శాసనసభ్యులు మరియి తిరుపతి బోర్డు మెంబెర్ జ్యోతుల నెహ్రూ ఏర్పాటు చేసిన శివకేశవుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో పాల్గొని శివాకేశవులను దర్శించుకున్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమం లో బీజేపీ ఇంచార్జ్ వర్మ, సూరంపాలెం బాలు,ఎల్లపు దొరబాబు,మాదారపు వీరబాబు,రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, మొగిలి గంగాధర్,తామారాడ ఎంపీటీసీ గోకేడ రాజా, గోకేడ ప్రసాద్,రాజనాల శ్రీను, సద్గురు మూర్తి, కర్ణాకుల సూరిబాబు ఇతరులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్న కూటమి ప్రభుత్వం

**- ఒమ్మి రఘురామ్ ఛలో తుని విజయవంతం చేయాలి**

ప్రజా భూమి జగ్గంపేట



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం అమలులో లేదని లోకేష్ సూచించిన రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతుందని కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షులు ఒమ్మి రఘురామ్ అన్నారు.తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా కూటమి పార్టీలు నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా బలం లేకపోయినా వైస్ చైర్మన్ పదవి పొందాలని అడ్డదారులు తొక్కి భయపెట్టి,ప్రలోభపెట్టి గెలవాలని చూస్తున్నారన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా పిలుపు మేరకు రేపు ఛలో తుని కార్యక్రమానికి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుండి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం ఇలా శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే భవిష్యత్ లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కలెక్టర్, జిల్లా ఎస్పీ బాధ్యత తీసుకొని ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు కరిగేలా సహకరించాలని కోరారు.

## తుని వైస్ చైర్మెన్ ఎన్నిక మళ్ళీ వాయిదా :డుమ్మా కొట్టిన వైసీపీ కౌన్సిలర్లు

ప్రజా భూమి తుని



హైడ్రామా నడుమ తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక రేపటికి వాయిదా పడింది.వైకాపా ఒంటెత్తు పోకడలపై తిరుగుబావుటా ఎగుర వేసిన పది మంది కౌన్సిలర్లు టీడీపీ కండువాలు కొట్టుకోవడం, మరికొందరు తెలుగు దేశం వైపు తొండంగి చూడడంతో వైకాపా కు దిమ్మతిరిగింది.పురపాలక సంఘంపై టీడీపీ పట్టుబిగించేలా రాజకీయ పరిణామాలు శరవేగంగా జరిగిపోయాయి.ఈనేపథ్యంలో కౌన్సిలర్లను వైకాపా బలవంతంగా వెత్తుకెళ్ళింది.17 మంది సభ్యులతో పూర్తి మెజార్టీ ఉందని చెప్పుకుంటున్న మాజీ ఎమ్మెల్యే రాజా వీరిని కౌన్సిల్ కు వెళ్ళకుండా దాచి పెట్టారు.నిర్దేశించిన సమయానికి టీడీపీ కౌన్సిలర్లు కౌన్సిల్ కు వచ్చారు.అయితే సమయం దాటుతుండడంతో సీఐ చెన్నకేశవ రావు చైర్ పర్సన్ ఇంటికి వెళ్ళి పూర్తి రక్షణ కల్పించాం..కౌన్సిల్ కు పంపించమని పదేపదే కోరినప్పటికీ మెజార్టీ ఉందని డాంబికాలు చెప్పిన రాజా కౌన్సిలర్లను విడిచి పెట్టలేదు.ఇక సమయం 12 దాటడడంతో ఎన్నికల అధికారి వైస్ ఛైర్మన్ ఎన్నికను రేపటికి వాయిదా వేశారు

## అన్నా క్యాంటీన్ లో అన్నదానం

**ఈ వారం దాత మారిశెట్టి భద్రం తనయుడు జగ్గారావు మౌలిక దంపతులు**

ప్రజా భూమి జగ్గంపేట





స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసి మారిశెట్టి పాపారావు తనయుడు మారిశెట్టి జగ్గారావు మౌలిక దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను మారిశెట్టి భద్రం ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా మారిశెట్టి భద్రం మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, జగ్గంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మారిశెట్టి రాధా, కింగం రమణ, నలమాటి ఆనంద్, దేగల సత్తిబాబు, ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ రాజు, కోడూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి ఆటో డ్రైవర్ల పై స్పెషల్ డ్రైవ్: 98 ఆటోలు సీజ్

**ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఎస్పీ బిందు మాధవ్**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లాలో ఉన్న ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సూచనలతో ట్రాఫిక్ 1 అండ్ 2 పోలీసులు స్మార్ట్ సిటీ నగరంలో ఓవర్ లోడ్ ప్యాసింజర్ ఓవర్ లోడ్ స్కూల్ చిల్డ్రన్స్ ఆటోలపై సరైన డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ లేని ఆటోలపై ఓవర్ స్పీడ్ అండ్ నెగ్లిజెన్సీ డ్రైవింగ్ ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆ స్పెషల్ డ్రైవ్ లో ఉదయం 7 గంటల నుండి స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా సుమారు 98 ఆటోలు సీజ్ చేసి కేసు నమోదు చేసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూప్రధాన రహదారులపై ఆటోలను నిర్లక్ష్యంగా నడిపితే వారిపై కఠిన చర్యలు తీసు కొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ,ఆటోలలో పరిధికి మించి ప్రయాణికులను ఎక్కించు కోవద్దని డ్రైవర్లకు సూచించారు. ప్రతి డ్రైవర్ తమ ఆటోపై సీరియల్ నెంబర్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆటో ఎక్కే మహిళల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు.మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.హైవే ల పట్ల ప్రభుత్వ నిబంధనలు పాటించాలని గుర్తు చేశారు. ఆటో డ్రైవ్ చేసేటప్పుడు డ్రైవర్ తమ కుటుంబాన్ని ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. మైనర్ పిల్లలను ఆటోలలో ఎక్కించుకుని పనికి తీసుకువెళితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆటోలో పరిమితికి నుంచి స్కూల్ పిల్లలను ప్యాసింజర్ ని ఎక్కించరాదని అంతేకాక ఆటోలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తమ పనులు చేసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో 1 వ పట్టణ సి ఐ ఎం రమేష్, 2వ పట్టణ ట్రాఫిక్ సిఐ డి రామారావు, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇర్రిపాకలోఅంగరంగ వైభవంగా శివ కేశవుల ప్రతిష్ఠ మహోత్సవం

**హాజరైన సచ్చిదానంద స్వామీజీ, బంగారయ్య శర్మ, పలువురు టీటీడీ బోర్డు మెంబర్లు, ఎమ్మెల్యేలు**

ప్రజాభూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి, దంపతులు శివ కేశవుల ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించి అనంతరం కోటిలింగేశ్వరుడు విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుని తపోవనం స్వామీజీ సచ్చిదానంద స్వామీజీ శృంగేరి పీఠం ఆంధ్ర తెలంగాణ ప్రచారకర్త బంగారయ్య శర్మ, వారణాసి శృంగేరి పీఠం ఇన్చార్జి ఇంద్రకంటి సత్యం వేద పండితులు చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠ మహోత్సవం జరిగింది. జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు జ్యోతుల నెహ్రూ మనవడు అనీష్ నెహ్రూ ప్రత్యేక పూజలతో ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, దాట్ల బుచ్చిరాజు, వరుపుల సత్య ప్రభ, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు పనబాక లక్ష్మి, జానకి దేవి, బెంగళూరు దర్శన్, రాజమండ్రి కోటేశ్వరరావు ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు చిక్కాల రామచంద్రరావు, వరుపుల సుబ్బారావు, ఎస్వీఎస్ఎన్ వర్మ,, ఆదిరెడ్డి అప్పారావు, చైతన్య రాజు, వాసిరెడ్డి ఏసుదాసు, రాజమండ్రి మాజీ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల బాబు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. వీరందరికి శివ కేశవుల దర్శనం తో పాటు అన్న ప్రసాదం తీర్థప్రసాదాలు అందించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్



## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నియోజవర్గ కమిటీల ఏర్పాటుపై సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రమేష్ యాదవ్ సూచనలు,సలహాలు మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నియోజవర్గ కమిటీలు ఏర్పాటులో భాగంగా మాజీ ఎంపీ పిఠాపురం నియోజకవర్గం కోఆర్డినేటర్ వంగ గీతా విశ్వనాథ్ ను కలిసి పిఠాపురం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మరియు బిసి కమిటీలు ఏర్పాటు గురించి చర్చించడం జరిగినది.ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథ్ స్పందిస్తూ ముందుగా బీసీ సెల్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను.అలాగే ఈ పదవి ఎంతో నమ్మకంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి మీకు అప్పజెప్పినందుకు సంతోషం, మీరు బిసి బడుగు బలహీన వర్గాల వారికి ప్రతి విషయంలోనూ అండగా ఉంటూ కూటమి ప్రభుత్వంలో వారికి జరుగుతున్న అన్యాయాలను నష్టాలను గ్రామస్థాయిలో వివరించి వారికి అండగా పోరాటాలు చేయాలని, అవసరమైతే మేము కూడా మీతో పాటు పోరాటాలకు సిద్ధమని ఈ సందర్భంగా వారు బిసి,బడుగు ,బలహీన వర్గాల వారికి మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం మునిసిపల్ చైర్మన్ గండేపల్లి బాబి సూర్యవతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనుసూరి ప్రభాకర్ కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కంబాల శ్రీనివాసరావు

**- నాగేళ్ల మహేష్, కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఐదువేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేత.**

ప్రజాభూమి గోకవరం :



కష్టాల్లో ఉన్న పేదలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అండగా నిలుస్తున్నారని, రామసేన సభ్యులు, గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర అన్నారు. గోకవరం డైవర్స్ కాలనీకి చెందిన నాగేళ్ల మహేష్ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. ఇటీవలే పిఠాపురం తన బంధువుల ఇంటికి వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదం మృతి చెందాడు. ఈ విషయాన్ని కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చి, కుటుంబానికి సహాయం చేయాలని కోరగా, ఆయన అందుబాటులో లేనప్పటికీ తక్షణమే స్పందించి,50 కేలోల బియ్యం, 5,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. మృతుడు కుటుంబానికి అందజేయాలని రామసేన సభ్యులు, బీజేపీ నాయకులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు రామసేన సభ్యులు బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రామసేన ఉపాధ్యక్షులు, బీజేపీ దళిత నాయకుడు వరసాల ప్రసాద్ సోమవారం మృతుడు నాగేళ్ల మహేష్ కుటుంబ సభ్యుల ఇంటికీ వెళ్లి పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. వారికి రెండు బస్తాలు 50 కిలోల బియ్యం, 5,000 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, ప్రగాఢ ప్రభా, గౌడు మురళి, పాలరౌతు ప్రసాద్, నల్ల అప్పారావు, తుంగపల్లి సుబాజీ, మందపాటి సతీష్, పాండు, ఆటోయూనియన్ సభ్యులు వెంకన్న, యోగి, వీరబాబు, పండు, రబ్బాని, రాజు, భీమరాజు, పార్వతి రావు, బీజేపీ దళిత యువత తదితరులు పాల్గొన్నారు..

## ప్రజాశక్తి విలేఖరి రామారావుని నియంత చూస్తానన్న వేణుగోపాల్ నాయుడిని వెంటనే అరెస్టు చేయాలి.

**టిడిపి నాయకుడు వేణుగోపాల్నాయుడుపై కేసు నమోదు చేయాలి.**

**పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై మండిపడుతున్న జర్నలిస్టులు.**

**కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




జర్నలిస్టులపై దాడులను అరికట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ కోరారు. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండల ప్రజాశక్తి విలేకరిపై తెలుగు దేశం నేత దాడి నేపథ్యంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలికి ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన దాడి వివరాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం మక్కువ మండల "ప్రజాశక్తి" విలేకరి రామారావుపై ఆ మండల టిడిపి అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు ఆదివారం దాడి చేయడమే కాకుండా 'నిన్ను చంపడం ఖాయం" అంటూ బెదిరించడం దారుణమన్నారు. ఈ దాడిని ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కాకినాడ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. మక్కువ మండలం ఏ- వెంకంపేట నుండి కాశీపట్నం వెళ్లే నూతన రహదారి వద్ద వేణుగోపాల్ నాయుడిని కలవడానికి వెళ్లిన విలేకరి రామారావుపై టిడిపి నేత బూతులు తిట్టడమే కాకుండా దాడి చేశారని ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. ఇటీవల ప్రజాశక్తి పత్రికలో 'ఎన్నికల కోడ్ అధికారులకు పట్టదా ..?' అనే శీర్షికన మంత్రి సంధ్యారాణి ఫ్లెక్సీలతో ఉన్న ఫోటోతో వార్త వెలువడగా కక్ష్య పెట్టుకున్న వేణుగోపాల్ నాయుడు ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ దాడికి పాల్పడ్డారన్నారు. విలేకరి రామారావుపై భౌతిక దాడికి తెగబడ్డాడు. షర్ట్ పట్టుకొని తలపై కొట్టాడని, ఇంకా దాడి చేస్తుండగా అక్కడ ఉన్న వ్యక్తులు అడ్డుకున్నారన్నారు. నీ అంతు చూస్తాను. నిన్ను ఇక్కడ చంపి పాతి పెడతానంటూ ఆగ్రహంతో విలేకరిపై విరుచుకుపడడం ఎంత వరకూ సమంజసం అన్నారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని చెప్పారు. వెంటనే కేసు నమోదు చేసి వేణు గోపాల్ నాయుడుని అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తనపై గాని మండలంలోని తన పార్టీ నాయకులు, కార్యకర్తలపై గాని ఎలాంటి వార్తలు రాసినా ' నీ భార్య పిల్లలకు నువ్వు దక్కవు. నిన్ను చంపడం ఖాయం ' అంటూ బెదిరించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని, పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ పట్టించుకోని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. మక్కువ మండల విలేఖరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు జి.శోభన్ బాబు, వాసంశెట్టి శ్రీనివాస్, కె.సత్యనారాయణ(సత్య), మంగా వెంకట శివరామ కృష్ణ, రాంజీ, ప్రజాశక్తి సిబ్బంది డి.శ్రీనివాస్, సురేష్, మంజన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పశువుల దొడ్ల స్థలాలను అక్రమంగా ఆన్లైన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రైతుల పశువుల దొడ్ల స్థలాలను అక్రమంగా ఆన్లైన్ చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని తమ స్థలాలకు హక్కు కల్పించాలని సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ కు రైతులు వినతి పత్రం అందించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు పంచాయితీ శివాపురం గ్రామానికి చెందిన ఆనెకాళ్ళ వెంకట రంగారెడ్డి తోపాటు పదిమంది రైతులకు చెందిన పశువుల దొడ్ల స్థలాలను అక్రమంగా ఆన్లైన్లో ఎక్కించుకున్నారని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాదిత రైతులు మాట్లాడుతూ పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు రెవెన్యూ ఇలా కాలోని మా స్వ గ్రామం శివాపురం గ్రామంలో 491 సర్వే నెంబర్ లో తమ పూర్వీకుల నుండి మూడు తరాలుగా సుమారు 80 సంవత్సరాలుగా తాము స్థలాలలో పశువుల పాకలను, గడ్డివాములను, పశువుల వ్యర్థాలను వేసుకుంటూ ఆ స్థలాలలో అనుభవంలో ఉంటున్నామని తెలిపారు. తమకు తెలియకుండా తమలో ఇద్దరు బాగాస్తులు మాత్రమే 87 సెంట్లు భూమిని అక్రమంగా ఆన్లైన్ చేసుకొని మీకు హక్కు లేదు. ఈ స్థలాలు మావి అంటూ దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. అక్రమంగా ఆన్లైన్లో నమోదు చేసుకున్న ఆనెకాళ్ళ చిన్న రామిరెడ్డి, వెంకటేశ్వర్లు ల పై చర్యలు తీసుకొని వారికి అధికారులు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని కోరారు. పూర్వీకుల నుండి తమ అనుభవంలో ఉన్న స్థలాలకు హక్కులు కల్పించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో రైతులు ఆనెకాళ్ళ వెంకట రంగారెడ్డి, ఆనెకాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, ఆనెకాళ్ళ వెంకట్ రెడ్డి, ఆనెకాళ్ళ వెంకట నారాయణ రెడ్డి ఉన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలను పెంచాలి: యంపిజె డిమాండ్

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ఏరియా హాస్పిటల్ ను పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి ఆధ్వర్యంలో యంపీజే ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ బృందంలో యంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొని హాస్పిటల్ మొత్తం కలియ తిరిగి అన్ని వార్డులను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో జిల్లా హాస్పిటల్లో 80 మంది డాక్టర్లు, అందులో స్పెషలిస్ట్ కూడా ఉన్నారని అలాగే నర్సింగ్ స్టాఫ్ అవసరం మేరకు ఉన్నారని, 370 బెడ్లతో ఓపిలు రోజుకు 700 వరకు వచ్చేదని, ప్రస్తుతం 19 డాక్టర్లు మాత్రమే ఉన్నారని, ఓపిలు సగానికి సగం పడిపోయిందని, అత్యవసర సేవల ఐసీయు కూడా లేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశ పడ్డారని, కాని గతంలో సదుపాయాలు కూడా కోల్పోయిన తీరు చూస్తుంటే..ఈ ప్రాంతం పై కూటమి ప్రభుత్వం మరియు ప్రజా ప్రతినిధులకు ఎంతటి ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు అని, ఇప్పటికే మెడికల్ కళాశాల పనులను ఆపి వారెంటో ప్రజలకు చూపించారని, ఈ ప్రాంతంలో ఏమైనా ప్రమాదాలు జరిగితే ఒంగోలు లేదా గుంటూరు పోయే పరిస్థితి ఉందని, ఈ లోపే రోగి పరలోకంకు చేరుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. వెను వెంటనే ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపి ప్రత్యేక దృష్టి సారించి వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని, లేకపోతే ప్రజా సంఘాలతో కలిసి ప్రజా ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపీజే పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి, నాయకులు షేక్ అబ్దుల్ రసూల్, పి మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలు 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, షేక్ సైదా డిమాండ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్నంలోని కొండారెడ్డి కాలనీకి చెందిన దాదాపు 30 మంది పేద కూలీలు మిర్చి కోతలకు మార్కాపురం నుండి పెద్దారవీడు మండలం చెట్ల మిట్ట గ్రామానికి మినీ వ్యాన్ లో ప్రయాణించి తిరుగు ప్రయాణంలో నికరం పల్లి వద్ద టైర్ పంచర్ కావడంతో అదుపుతప్పి రోడ్డు మీద బోల్తా పడటంతో మృతి చెందిన షేక్ మున్ని (35) అరబోలు లక్ష్మీదేవి (40) కుటుంబా లకు ఒక్కొక్క కుటుంబా నికి పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త షేక్ సైదా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం లో పొలంలో కరెంట్ స్తంభానికి ట్రాక్టర్ గుద్దుకొని బోల్తా పడి ఆరుగురు మహిళ కూలీలు మరణిస్తే ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించిందని ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రమాదంలో " రెక్క ఆడితే కానీ డొక్కా- నిండని "పేదల బ్రతుకులు రోడ్డు ప్రమాదాల రూపంలో చితికి పోతున్నాయనీ అలాంటి కుటుంబాలను ఆదుకోవలసిన కనీస ధర్మం ప్రభుత్వానిదే! అని సైదా అన్నారు. మృతి చెందిన షేక్ మున్ని, లక్ష్మీదేవి కుటుంబాల ను ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే గాయాలతో వివిధ వైద్యశాల ల్లో చికిత్స పొందుతున్న కూలీల కు ప్రభుత్వం వైద్య సాయం అందించాలని క్షతగాత్రుల కు 2. లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించాలని సైదా ప్రభుత్వాన్ని కోరారు.

## మిరప కోతలకు వెళ్లే కూలీలను ఆర్టీసీ బస్సుల్లో తరలించిన పట్టణ పోలీసులు.

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురంలో మండల పరిధిలోనీ గ్రామాలకు మిరప కోతలకు వెళ్లే కూలీలకు అవగాహన కల్పించి పనులకు వెళ్లేందుకు దగ్గరుండి ఆర్టీసీ బస్సులు ఎక్కించిన సిఐ సుబ్బారావు,ఎస్సై సైదుబాబు.మిర్చి కూలీలతో వెళుతున్న అశోక్ లేలాండ్ వాహనం నిన్న నికరంపల్లి వద్ద బోల్తా పడి ఇద్దరు మహిళలు మృతి చెందిన సంగతి తెలిసిందే!ఓవర్ లోడ్ కారణంగా ఆటోలు ప్రమాదానికి గురవుతున్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసిన పోలీస్ వారికీ కృతజ్ఞతలు తెలిపిన పట్టణ బిజెపి అధ్యక్షులు పాదర్తి. ఆంజనేయులుఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## నీడ్ ఎన్ డిడ్ వారి సహకారంతో పేద మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో రాజ్యలక్ష్మి కాలనీకి చెందిన షేక్ మౌలాని కి ఒక నెలకి సరిపడే సరుకులను నీడ్ ఎన్ డిడ్ అనే ఒక స్వచ్ఛంద.సంస్థ.వారు అందజేశారు.పేద కుటుంబానికి చెందిన షేక్ మౌలాని కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండేది.ఇటీవల ఓ ప్రమాదంలో ఆమె గాయపడి నడవలేని స్థితిలో ఉన్నదని ఈ విషయం తెలుసుకున్న ఆమె కి వారి నివాసం లో సరుకులను అందజేశారు. రాజేష్ కుమార్, వెల్లంపల్లి సుబ్బారావు, దుర్గ ప్రసాద్, మరియు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, చైర్మన్ మాదాసు రంగనాయకులు వైస్ చైర్మన్ నల్లబోతుల శ్రీనివాసరావు, డిప్యూటీ సెక్రటరీ దేవలూటి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలం కాశయ్య తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని శంకర్ ఆకాంక్షించారు.

# శ్రీశైలం కాలినడకన వెళ్ళే భక్తులకు ఏలూరి లక్ష్మీదేవి

**చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా మందుల పంపిణి.**
**ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏలూరి వెల్లడి.**

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం కాలినడకన వెళ్లే శివ భక్తులకు ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆసరాగా నిలబడనుంది. నల్లమల అడవిలో కాలిబాటన వెళ్లి శివపార్వతులనుదర్శించుకునే భక్తులకు అవసరమైన వైద్య సహాయం అందించనున్నట్లు ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో లీ ఫార్మా లిమిటెడ్, ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో.జ్వరం, కాళ్లనొప్పులు తగ్గడానికి ట్యాబ్లెట్స్, తొడల రాపిడి పౌడర్, అలర్జీకి మందుల తోపాటు ఆయింట్మెంట్, వాంతులు, గుండెనొప్పి మందులు, నీరసం తగ్గడానికి సెలైన్ , గ్యాస్ట్రిక్ సంబంధిత యాంటాసిడ్స్, అలాగే గాయాలు మానడానికి ఆయింట్మెంట్ , యాంటిబయోటిక్ , దగ్గు, జలుబు, ఆస్మా మరియు ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉచితంగా మందులను అందించనుంది. ఈ మందులను ఇస్కాన్ సంస్థ ద్వారా భక్తులకు అందించనుంది. ఇందుకోసం ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సంస్థ పలు ఫార్మా కంపెనీలను సంప్రదించి దాదాపు 10 రోజులపాటు నడకదారిన వెళ్ళు భక్తులకు సరిపడా మందులను సిద్ధం చేసింది. అంతేగాకుండా వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని దారిపొడవునా భక్తులకు నీళ్లు, మజ్జిగ కూడా అందించనున్నట్లు డాక్టర్ ఏలూరి తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఎంపిక చేసిన ప్రదేశాలలో భక్తుల కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సంస్థ ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాలిబాటన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి వెళ్లే భక్తులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వాలంటీర్లు కూడా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాగా ఉచిత మందుల పంపిణి సేవలో పాల్గొనే వారు తమ వివరాలు పెద్ద దోర్నాలలోని ఇస్కాన్ సంస్థ వద్ద నమోదు చేయించుకోవాలని అన్నారు. ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సంస్థ గత కొన్నేళ్లుగా ప్రజలకు పలు విధాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా కరోనా సమయంలో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలో మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సహాయం అందించడం జరిగిందని ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు.

## యువత విద్యార్థుల భద్రత కు చర్యలు తీసుకోండి

### ఎస్పీ నీ కోరిన పార్లమెంట్ తెలుగు యువత జనరల్ సెక్రటరీ అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



జిల్లాలో యువత మరియు విద్యార్థుల భద్రత కోసం తగు చర్యలు తీసుకోవాలి అని కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఐపీఎస్ ను కడప తెలుగు యువత పార్లమెంటు జనరల్ సెక్రటరీ అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి కోరారు. సోమవారం కడప కేంద్రం లోని ఎస్పీ కార్యాలయం లో జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన విజయ్ కుమార్ రెడ్డి జిల్లా యువత చెడు వ్యసనా లకు గురి అవుతున్నారు అని అవగాహన కార్య క్రమాలు చేపట్టి యువతకు మంచి మార్గంలో పయనించేలా చర్యలు తీసుకోవాలి అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు కూడా టెక్నాలజీ మోజులో చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారు అని వారిని కూడా వ్యసనాలకు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలి అని కోరారు.అలాగే యువత భద్రత పైన మరియు అనేక అంశాలపై మాట్లాడా రు.విజయ్ కోరిన అంశాలకు ఎస్పీ సానుకూలంగా స్పందించారు.

## మాదక ద్రవ్యాలు వద్దు - ఆరోగ్యమే ముద్దు - డివైఎఫ్ఐ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




మాదక ద్రవ్యాలు నిర్మూలనకు అందరూ ముందుకు రావాలని ముఖ్యంగా యువత కలసి రావాలని చెడు వ్యసనాలకు బానిసై ఉజ్వల భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని ప్రొద్దుటూరు డీఎస్పీ భావన తెలిపారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కడప జిల్లా కమిటీ ముద్రించిన డ్రగ్స్ వద్దు ా- ఆరోగ్యమే ముద్దు పోస్టర్ ను ప్రొద్దుటూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ భావన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ భావన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత దేశ భవిష్యత్ కు బాటలు అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని ఎవరైనా మత్తు పదార్థాలు వాడినా, అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఇటువంటి చైతన్య కరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ సంఘం వారికి అభినందనలు తెలిపారు. అనంతరం సీఐటీయూ కార్యదర్శి సత్యనారాయణ, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు, కార్యదర్శి మేరి కుమార్, విశ్వనాథ్ లు మాట్లాడుతూ యువతను చైతన్య పరిచే కార్యక్రమాలను డివైఎఫ్ఐ ముందు నుండి చేస్తుందని అన్నారు. పోరాటాలు,ఆందోళనలు కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం గట్టి చర్యలు చేపట్టాలని యువత కూడా వాటి వైపు వెళ్లకుండా వుండాలని భవిష్యత్ లో విద్యా సంస్థల లో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు విజయ్ కుమార్, రాఘవ, ఆటో వర్కర్స్ యునియన్ నాయకులు శేఖర్, డివైఎఫ్ఐ నాయకులు శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు వేతనాలు పెంచా

## అంగన్వాడి వర్కర్లకు గ్రాడ్యుటి అమలు చేయాలి

### మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో విడుదల చేయాలి

**పులివెందుల ఆర్డిఓ,సిడిపిఓ కు సిఐటియు అంగన్వాడి నాయకురాలు వినతి..**

ప్రజాభూమి పులివెందుల అర్బన్ టౌన్



రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడి సమస్యల సమ్మెలో భాగంగా సోమవారం పులివెందుల పట్టణంలో మినీ సెక్రెటరీ కార్యాలయం సమీపంలో సోమవారం ధర్నా నిర్వహించారు అంగన్వాడీలకు వేతనాలు,గ్రాడ్యుటి అమలు,మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మారుస్తూ జీవో విడుదల చేయాలని పులివెందుల ఆర్డీవో చిన్నయ్యకు,సిడిపిఓ శ్రీలతకు పులివెందుల సిఐటియు అనుబంధం అంగన్వాడి నాయకురాలు ధర్నా నిర్వహించి అనంతరం వారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదగర్భిణీలు,బాలింతలు,చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు,అనేక సేవలు అందిస్తున్నామని,అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తూ,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 సంవత్సరం నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు అన్నారు.అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించాము అన్నారు. అప్పుడు సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు 2024సంవత్సరం జూలై లో వేతనాలు పెంచుతాము సమ్మెను నిర్మించాలని తెలిపారు.ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.అయినా నేటి వరకు సమస్యలు పరిష్కారం చేయలేదని కావున ఈ క్రింది సమస్యలు పరిష్కారంచేయాలని కోరుతున్నామని అన్నారు.అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000/-లు ఇవ్వాలని,గ్రాట్యూటీ అమలుచెయ్యాలని,రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని,హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచేయాలని,సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని వారు కోరారు.సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలిగించాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20వేలు,వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,సమ్మెకాలంలో చనిపోయిన వారికి కూడా అమలుచేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలని, అన్నియాప్లు కలిపి ఒకేయాప్ మార్పుచేయాలని, పెండింగ్లో ఉన్న 164సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని,మెనూచార్జీలు పెంచాలని,ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని తదితర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు ఇందుకుఆర్డిఓ, సిడిపిఓ స్పందిస్తూ మీ సమస్యలను జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పులివెందుల యూనియన్ నాయకులు సలీమా సుధా, స్వప్న, మమత, శ్రీలత, స్రవంతి, వెంగమ్మ, అపర్ణ,లావణ్య,సుజాత,భారతి,దుర్గ,కళ,మాధవి,రిబిక,శాంతి,పుష్పమని,రామంజనమ్మ పాల్గొన్నారు.

## అంగనవాడి సమస్యలపై ఎమ్.ఆర్.ఒ.కు వినతి పత్రం



ప్రజా భూమి ముద్దనూరు

స్థానిక ఐ సి డి ఎస్ పరిధిలో ఉన్న అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత యూనియన్ నాయకులు కార్యకర్తలు సోమవారం తాసిల్దార్ వరద కిషోర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా అంగన్వాడి సెంటర్లకు పంపిణీ చేసే నిత్యవసర వస్తువులు ప్రతి నెల ఒకటి లేక రెండవ తేదీల్లో పంపిణీ చేయాలని, సెంటర్ల వద్దనే వేలిముద్రలు వేయించు కోవాలన్నారు. అలాగే కొన్ని అద్దె భవనాలు (అంగన్ వాడి) ఉండడం చేత నిలవ ఉంచేందుకు అవస్థలు పడుతున్నామని అన్నారు, వాటికి సొంత భవనాలు నిర్మించుకునేందుకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత యూనియన్ నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లేల మాజీ సర్పంచ్ సతీమణిని పరామర్శ



ప్రజాభూమి, పులివెందుల(తొండూరు)

తొండూరు మండలంలోని మల్లెల గ్రామ మాజీ సర్పంచ్ చింతకుంట నాగిరెడ్డి సతీమణి సరళా దేవి ఇటీవల కాలికి గాయమై ,మోకాలు ఆపరేషన్ చేయించుకున్నది.విషయం తెలుసుకున్న శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి సోమవారం వారి నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. గాయం నుంచి త్వరగా కోలుకోవాలని ఆమె భగవంతుడుని ఆకాంక్షించారు.

## చిరుత పులి అడుగులే అని నిర్ధారించిన ఫారెస్ట్ అధికారులు

ప్రజాభూమి, పులివెందుల (లింగాల)



పులివెందుల నియోజకవర్గం లింగాల గ్రామంలో చిరుత పులి అడుగుజాడలు కనిపించాయి. చిరుత పులి అడుగు జాడలు కనిపించడంతో రైతులు ఆందోళన చెందారు.ఈ విషయమై ఆది వారం రాత్రి ఫారెస్ట్ అధికారులు వచ్చి రైతు పొలంలోని అడుగు జాడలను పరిశీలించారు. ఆ అడుగులు చిరుత పులి అడుగులై ఉండవచ్చని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. రైతులందరూ జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు.

## ఎంపీ అవినాష్ రెడ్డికి మెమొంటును సమర్పించిన శ్రీ కోదండరామ దేవస్థానం కమిటీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్లకి విచ్చేన కడప ఎంపీ వై యస్ అవినాష్ రెడ్డిని సోమవారం పోరుమామిళ్లలోని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసినా శ్రీ కోదండ రామస్వామి దేవాలయం రెడ్డి నగర్ గౌరవ అధ్యక్షులు చిత్తా రావి ప్రకాష్ రెడ్డి, ఆలయ చైర్మన్ చాపాటి లక్ష్మి నారాయణరెడ్డి కలిసి శాలువా మెమొంటో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కరెంట్ రమణారెడ్డి, సాయి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## 9 న ఉపాది పనుల సామాజిక తనిఖీ, కార్పొరేషన్ లోన్ల ఇంటర్వ్యూ యం పి డి ఒ. వెంగమునిరెడ్డి



ప్రజా భూమి, బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారి మఠం మండలంలో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులపై సామాజిక తనిఖీ అలాగే అన్ని కార్పొరేషన్ ల ద్వారా లోన్లకు వచ్చిన దరకాస్తులపై రేపు అనగా 19/02/2025 బుధవారం ఇంటర్వ్యూ లు ఉంటాయని బ్రహ్మంగారి మఠం మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి ఒక ప్రకటనలో మండల ప్రజలకు తెలియచేసారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా జరిగిన పనులలో,30/01/2025నుండి 06/02/2025 వరకు జరిగిన 18 వ రౌండు సామాజిక తనిఖీ గురించి చర్చించుటకు బ్రహ్మంగారి మఠం లోని స్త్రీ శక్తి భవన కార్యాలయంలో ప్రజా వేదిక జరుగుతుందని కాబట్టి మండలంలోని ప్రజా ప్రతినిధులు, సంభందిత అధికారులు పాల్గొనాలని ఆయన తెలిపారు.

### 19 న కార్పొరేషన్ లోన్ల ధరకాస్తు దారులకు ఇంటర్వ్యూలు

బ్రహ్మంగారిమఠం మండలంలో బీసీ, కాపు, బలిజ, తెలగ, ఒంటరి, ఆర్థికంగా వెనుకబడిన వర్గం, రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్లకు సంబంధించిన బ్రహ్మంగారిమఠం మండలంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 19 వ తేదీన బుధవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్థానిక బ్యాంకు మేనేజర్ల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహింస్తున్నామని మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూకు వచ్చేటప్పుడు ఆన్లైన్ అప్లికేషన్, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ మరియు విద్యా అర్హత పత్రాలు ఒరిజినల్ తో పాటు రెండు జతల జిరాక్స్ పత్రాలు వెంట తీసుకొని ఇంటర్వ్యూకు ఫిబ్రవరి 19వ తేదీ హాజరుకావాలని లోన్లు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తెలిపారు.

## రేపు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్న స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రేపు మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమి షనర్ రాముడు తెలిపారు పులివెందుల మున్సిపా లిటీ పరిధిలో డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న యువతీ , యువకులు 19 వతేది ఉదయం 10 గంటలకు పాత మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఆధార్ కార్డు రేషన్ కార్డ్ ఆదాయ కుల ధ్రువీకరణ ఒరిజినల్ సర్టిఫికెట్ తీసుకొని ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

## శ్రీదేవి,భూదేవి సమేత రంగనాథుని దర్శించుకున్న వైకాపా నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో సందర్భంగా సోమవారం శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామిని మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వర ప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ చైర్మన్ రసూల్, జె సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ కోడి రమణ లు స్వామివారిని దర్శిం చుకున్నారు. వేద పండితులు రాజేష్ శర్మ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందుగా గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ చింతకుంట సుదీకర్ రెడ్డి, ఈవో రమణలు వారిని దుశ్శాలువాలతో, పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల సంవత్సరాల నుండి రంగనాథ స్వామి తిరుణాల జరపడం ఆనవాయితీగా వస్తుందని,ఈ రథోత్సవం లో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణం గ్రామో త్సవ నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంకా లమ్మ తల్లి దేవస్థాన చైర్మన్ ప్రసాదు, పద్మనాభరె డ్డి, రవి, సోపాల వీర, గ్రామ ప్రజలు తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## రైతులు రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పకుండా చేయించుకోవాలి

ప్రజాభూమి, పులివెందుల



రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలు రాయితీలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసా య కార్యాలయం లో చేపట్టిన రైతులకు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఏవో నాగలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులకు వచ్చే పథకాలు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, రాయితీలు, పెట్టుబడి, ఎరువుల రాయితీలు, పంటల బీమా, పంటలకు కనీసం మద్దతు ధర,పంటల రుణాలు వివిధ రకాల వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖల సేవలను పొందాలంటే రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి అని ఆమె తెలిపారు ఈ నమోదుకు రైతు పట్టాదారు పాసుపుస్తకం,జిరాక్స్ లేదా వన్ బి, ఆధార్ జిరాక్స్ ఆధార్ నెంబర్ కు లింకు అయిన ఫోన్ తీసుకొని రైతు సేవా కేంద్రం వద్ద రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆమె కోరారు. ఇంతవరకు దాదాపు 1900 మంది రైతులు నమోదు చేయించు కున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ రమాదేవి, స్వాతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కొట్టాల పాఠశాలవిద్యార్థులకు దుస్తుల పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ళ



పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న బాలబాలికలు 117 మందికి సంస్థ వ్యవస్థాపకులు చిత్తా తోమాస్ రెడ్డి, డాక్టర్. గీతా దంపతులు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి జి. శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివేది పేదింటిని బిడ్డలేనని వారికి ఉచితంగా కొత్త దుస్తులు పంపిణీ చేయడం హర్షినియమన్నారు. ప్రతి ఏడాది చిత్తా తోమాస్ రెడ్డి, డాక్టర్ గీతా దంపతులు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేదింటి బిడ్డలకు నోట్ బుక్ లు, దుస్తులు పంపిణీ చేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు సహకారం అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు వారి సేవలను ఉపయోగించుకొని చదువులో రాణించి అభివృద్ధి బాటలో పయనించాలని దాదా పీర్ కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు, ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, మహేష్ కుమార్, సురేష్ కుమార్, విజయలక్ష్మి, పరిమళ జ్యోతి, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేషనల్ హైవే పనులను ఆపి ధర్నా చేసిన రైతులు

### ఎమ్మెల్యే పుట్టా స్పందించి రైతులకు న్యాయం చేయాలి నష్టపరిహారం త్వరగా వచ్చేటట్లు చేస్తామని హామీ ఇచ్చిన తహశీల్దారు దామోదర్ రెడ్డి

ప్రజా భూమి, బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠంమండలం మల్లేపల్లి పంచాయతీలో నేషనల్ హైవే విస్తరణలో భూములు నష్టపోయిన రైతులు స్థానిక సర్పంచ్ భర్త నారాయణ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు ఈ ధర్నాలో రైతులు మాట్లాడుతూ, నేషనల్ హైవే లో మా పొలాలు పోగొట్టుకొని రోడ్డున పడ్డామని ప్రభుత్వం మా భూములకు మార్కెట్ విలువతో నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల విలువ చేసే భూమికి పది లక్షలు మాత్రమే నష్ట పరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటే ఒప్పుకునేది లేదని రైతులు తెలిపారు. ఇదే నేషనల్ హైవే లో భూములు కోల్పోయిన పులివెందుల ప్రాంతానికి చెందిన రైతులకు ఒక న్యాయం మైదుకూరు నియోజకవర్గం రైతులకు మరో న్యాయం అంటూ నిలదీశారు. కాబట్టి మైదుకురు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ జోక్యం చేసుకొని తగిన నష్ట పరిహారం ఇప్పించాలని రైతులు నిరసన తెలుపుతూ డిమాండ్ చేసారు.

## మార్క్ ఫెడ్ ద్వారానే రైతులు కందులు విక్రయించాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



మార్క్ ఫెడ్ ద్వారానే రైతులు కందులు విక్రయించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక టిబి రోడ్డు లోని మార్కెట్ యార్డ్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎ.పి మార్క్ ఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధరపై కంది కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డ్ నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంది పంట సాగు చేసిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలలో సిఎంఏపిపి నందు తమ పేర్లను నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న రైతులకు ఏ తేదిన, ఎంత ఉత్పత్తి, ఎక్కడికి తీసుకురావలెని అనే పూర్తి వివరాలను సంక్షిప్త సమాచారం రూపంలో నమోదు చేసుకున్న సెల్ నెంబర్ కి పంపబడుతుందని వివరించారు. సంక్షిప్త సమాచారం పొందిన రైతులు తమ ఉత్పత్తులను సంబంధిత కొనుగోలు కేంద్రాల కు కేటాయించిన తేదీన తీసుకుని రావలన్నారు. కోసిన కంది పంటను నూర్పిడి చేసి బాగా ఆరబెట్టి శుభ్రం చేయాలన్నారు. శుభ్రం చేసిన కందులను తేమ శాతం 12% లోపు ఉండేటట్లు ఆరబెట్టుకొని తీసుకురావాలని, ముందుగా రైతులకు ఖాళీ గోనె సంచులు ఇవ్వబడవని, రైతులు తమ కందులను తమ సొంత గోనె సంచులలోనే దగ్గరలో వున్న కొనుగోలు కేంద్రమునకు తీసుకురావాల న్నారు. కొనుగోలు కేంద్రమునకు రైతులు తెచ్చిన కందులు నాణ్యత ప్రమాణాలలతో ఉన్నట్లయితే తూకాలు చేసి ఎ.పి. మార్కెఫెడ్ ఏర్పాటు చేసిన చేసిన గోనె సంచులలోనే నింపబడునని, రైతులు తాము తీసుకొని వచ్చిన గోనె సంచులను తప్పకుండ వెనక్కి తీసుకొని వెళ్ళాలని, కొనుగోలు కేంద్రాలలో లోడింగ్ వరకు రైతులే మొత్తం ఖర్చు భరించాలని వివరించారు. రైతులు తమ కంది పంట ఈ ం క్రాప్ నమోదు అయినదో లేదో చూసుకొనవలెను, నమోదైన వారి నుండి మాత్రమే కొనుగోలు చేయాలని, ఆధార్ తో అనుసంధానించిన బ్యాంకు అకౌంట్ నెంబరు, ఐఎఫ్ఎస్సి కోడ్స్ తో పాటు రైతు పట్టాదారు పాసుపుస్తకం మరియు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకొని రావాలని వివరించారు. కొనుగోలు పూర్తయిన తరువాత ఆధార్ తో లింక్ అయిన ఖాతా కు డబ్బులు జమ చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఈ.వి.సుధాకర్ రెడ్డి, కె.సి. కెనాల్ డిస్ట్రిబ్యూటరి వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్, కౌన్సిలర్ కమాల్, అనిల్, నాయకులు నంద్యాల భార్గవ్ రెడ్డి, వద్ది బాలుడు, కామిశెట్టి బాబు, వంగల నారాయణ రెడ్డి, రసూల్ గౌస్, శేఖర్, భాస్కర్, గురప్ప, రామాంజనేయులు రెడ్డి, కొర్రపాడు సుధాకర్ రెడ్డి, నాగేష్, గురివిరెడ్డి, చిన్నశెట్టి పల్లె నరసింహ రెడ్డి, లక్ష్మణ్, బూతురు వెంకట్రామి రెడ్డి, కృష్ణారెడ్డి, గోపల్లె సుబ్బిరెడ్డి, రఘునాథ రెడ్డి, రమేష్, వెంకట్రామి రెడ్డి, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ఉద్యోగులకు గంట ముందు అనుమతి ఇవ్వడం హర్షనీయం

ప్రజాభూమి, వేంపల్లె



రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరికి సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని టిడిపి మైనార్టీ యువ నాయకుడు యాసిన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాసం ఉంటారని అలాంటి వారికి ఇబ్బందులు లేకుండా చేసేందుకు గంట ముందస్తు అనుమతి ఇవ్వడం సంతోషకరమైన విషయమని అన్నారు. రంజాన్ పవిత్ర మాసం మార్చి 2 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ముస్లిం ఉద్యోగులందరికి ఒక గంట ముందుగానే విధుల నుండి వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంతో ప్రత్యేక ప్రార్ధనలు చేసుకొనేందుకు ముస్లిం ఉద్యోగులకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## మహిళకు రక్తదానం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పట్టణంలోని అమ్మవారిశాల వీధికి చెందిన లక్ష్మి అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతూ పొద్దుటూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి నందు చికిత్స కొరకు చేరగా అక్కడి వైద్యుల సూచన మేరకు ఆమెకు చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరమని సూచించగా వారి బంధువులు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణను సంప్రదించగా ఆయన ప్రొద్దుటూరు పట్టణంలో విలేకరిగా విధులు నిర్వహిస్తున్న టంగుటూరు ఉదయ్ కుమార్ చే రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా రక్తదాతకు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున అలాగే రోగి బంధువుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కే ప్రాధాన్యత

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కే ప్రాధాన్యత ఇస్తామని శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. మండలంలోని గోపవరం పంచాయతీ సాయి కుటీర్ రోడ్డులో సోమవారం ఎంజీఎన్ ఆర్ఈఎస్ నిధుల కింద పది లక్షల రూపాయల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్లను పూర్తిగా విస్మరించిందని, ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి, పొట్టు లక్ష్మి రెడ్డి, ధనియాల ఈశ్వర్ రెడ్డి, బచ్చల ప్రతాప్, గోపవరం సర్పంచ్ మోసే, ఇటుకల బట్టి గురెడ్డి, మాజీ ఎంపీటీసీ గురు రెడ్డి, ఆవుల రాజారెడ్డి,లతాటి శ్రీనివాస్ యాదవ్ , మాజీ వార్డు మెంబర్ గురివిరెడ్డి, బ్లీచింగ్ పుల్లయ్య, మిట్రీ చంద్రమోహన్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ ఈశ్వర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, కుళ్ళు శ్రీనివాసులు, మరియు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డ్ మెంబర్లు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామాయణం విలువలు పై ఆధ్యాత్మిక కార్యక్రమం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రామాయణం వాటి విలువలు అనే అంశంపై తవాస్మి అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ చక్రధర్ ప్రసంగం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ ఎల్.తరునేంద్ర శేఖర్ అధ్యక్షతన తవాస్మి అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ చక్రధర్ ఆధ్యాత్మిక సేవ కార్యక్రమంలో భాగంగా రామాయణం నుంచి మనిషి ఎటువంటి విలువలు పెంపొందించుకోవాలో, ఎటువంటి కర్తవ్యాలు ఏ విధంగా నిర్వహించాలో, శ్రీరాముడు తమ రాజ్యపాలన లో ఎటువంటి కర్తవ్యాలు నిర్వహించాడునే అంశం పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బద్రి నారాయణ, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి కళాశాల డైరెక్టర్ సుబ్బరాయుడు ఏవో రాజు అధ్యాపక అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఆర్ కె హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు మరువలేనివి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




ఆర్ కె హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య తెలిపారు. సోమవారం ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధ శరణాలయానికి ఆర్ కె హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి సహకారంతో అందించిన 50 వేల రూపాయల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వెలగని వీధి దీపాలు

### - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల వేంపల్లె పట్టణంలోనీ ప్రధాన రోడ్లపై ఉన్న వీధి దీపాలు వెలగడం లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ వాపోయారు. సోమవారం స్థానిక బిజెపి నేతలతో కలిసి విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్ల విస్తరణ పనుల నిమిత్తం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇంతవరకు పంచాయతీ అధికారులు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయలేదన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రజల నుంచి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ, మౌలిక వసతులు కల్పించడంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, బిజెపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతుసుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, నాగరాజు, సురేష్, నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

## -టీటీడీ చైర్మన్, ఈవోను కలిసిన ఆలయ కమిటీ సభ్యులు



ప్రజాభూమి, రాప్తాడు

నియోజకవర్గ కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయ నిర్మాణానికి టీటీడీ పాలక మండలి నుంచి నిధులు మంజూరు చేయాలని సోమవారం తిరుమల టిటిడి కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు ని ,ఎగ్జిక్యూ టివ్ ఆఫీసర్ శ్యామలరావుని ఆలయ కమిటీ అధ్యక్షుడు గంజి చిట్టి రాముడు కమిటీ సభ్యులు వినతి పత్రాన్ని అందించారు . అదేవిధంగా తిరుమలకు దర్శనార్థం వచ్చిన హెూం మంత్రి వంగలపూడి అనిత అని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత, ఆమె సోదరుడు పరిటాల మురళి పర్యవేక్షణలో పండమేటి వెంకటరమణ స్వామి ఆలయ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని , టీటీడీ నుండి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సిఫారసుతో తిరుమలకు వచ్చి టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ని కలిసి వినతి పత్రాన్ని అందించామని ఆయన సానుకూలంగా స్పందించి నిధుల మంజూరు పై పరిశీలిస్తామని తెలిపామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బట్టి నరసింహులు , చంద్ర తదితరులు పాల్గొన్నారు .

# తప్పిపోయిన బాలుడిని తల్లి చెంతకు చేర్చిన పోలీసులు

ప్రజాభూమి హిందూపురం టౌన్



హిందూపురం రైల్వేస్టేషన్ లో అనుమానాస్పదంగా తిరుగుతున్న 8 ఏళ్ల బాలుడిని చేరదీసి టూ టౌన్ ఇంచార్జ్ సీఐ జనార్ధన్ ఆధ్వర్యంలో సోమవారం తల్లి చెంతకు చేర్చారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ముఖేష్ సింగ్ అనే 8 ఏళ్ల బాలుడురైల్వే స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా సదురు బాలుడిని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి వివరాలను సేకరించారు. సదురు బాలుడు ఇచ్చిన సమాచారం మేరకు తల్లి సరితా దేవి బెంగళూరు సిటీ యలహంక లో తప్పిపోయి హిందూపురం రైల్వే స్టేషన్ కు వచ్చినట్లు గుర్తించారు. వెంటనే తల్లికి సమాచారం ఇవ్వడంతో సాయంత్రం ఆమె ఇక్కడకు చేరుకుంది. పూర్తిస్థాయిలో వివరాలను గుర్తించిన పోలీసులు బాలుడిని తల్లి సరితా దేవికి అప్పగించారు. తప్పిపోయిన తన కుమారుడిది అప్పగించడం పట్ల తల్లి సరితా దేవి తదితర కుటుంబ సభ్యులు ఇన్చార్జి సీఐ జనార్దన్ తో పాటు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 20న రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

## -మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా బీసీ, ఈబీసీ, కాపు కార్పొరేషన్ పథకాల కింద 2024-25 ఆర్థిక సంవత్సరాలనికి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఈ నెల 20వ తేదీన పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ వివిధ బ్యాంక్ అధికారులు సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ దరఖాస్తు తో పాటు కులం, ఆదాయం, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ తదితర గుర్తింపు కార్డులతో హాజరు కావాలని కోరారు.

# 19న మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు

## -మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలంలోని 14 గ్రామ పంచాయితీలలో బీసీ, ఈబీసీ, కాపు కార్పొరేషన్ పథకాల కింద 2024-25 ఆర్థిక సంవత్సరాలనికి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఈ నెల 19వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో వివిధ బ్యాంక్ అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సరస్వతి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా ఉన్న 14 గ్రామపంచాయతీలలో వివిధ కార్పొరేషన్ ల ద్వారా 328 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. వీరందరూ దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఇతర ధ్రువీకరణ పత్రాలుతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

# ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## -కమిషనర్ కు విన్నవించిన కార్మిక నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులు కమిషనర్ చాంబర్ ముందు ఆందోళన చేసి, వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ సంఘం శ్రీనివాసులుకు అందజేశారు. పురపాలక సంఘంలో శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు అమలు చేస్తున్న ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అయితే ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకుండా వారికి వేతనాలు నేరుగా పురపాలక సంఘమే అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులకు వర్తింపజేయాలని, ఈ నెల 17వ తేదీ నుంచి మార్చి ఆరవ తేదీ వరకు దశల వారీగా ఉద్యమాలను చేపడుతున్నట్లు కమిషనర్ కు వివరించారు. ఈ ఉద్యమాల్లో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ముత్యాలప్ప, సురేష్, రంజాని, సుబ్రహ్మణ్యం, నరేష్, మంజుళ, నేతాజీ, శంకర్, ఆది పాల్గొన్నారు.

# నలుగురు దోపిడీ దొంగలు అరెస్ట్

## -రూ.33 వేల నగదు, నాలుగు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

## -డి.ఎస్.పి కెవి మహేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రహదారుల్లో కాపుగాచి దోపిడీకి పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి నుండి రూ. 33 వేల నగదు, నాలుగు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు హిందూపురం డి.ఎస్.పి. కెవి మహేష్ తెలిపారు. ఇందుకు సంబంధించి సోమవారం డి.ఎస్.పి. పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. హిందూపురం పట్టణంలోని ఎస్.సడ్లపల్లికి చెందిన ఏ. నాగరాజు, ఏ.గంగాధర్, శివకుమార్, టి.వెంకటేష్ లు చెడు వ్యసనాలకు బానిసలై అక్రమ సంపాదన పై దృష్టి సారించారన్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో వెళుతున్న ద్విచక్ర వాహనదారులను ఆపి వారిని భయభ్రాంతులకు గురిచేసి వారి నుండి నగదు లాక్కోవడం, లేనిపక్షంలో ఫోన్పే ద్వారా వారి ఖాతా నుండి తమ ఖాతాల్లోకి నగదును వేయించుకోవడం చేసేవారన్నారు. పలుమార్లు గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఇదే తరహాలో వ్యాపకాలు సాగించారని పేర్కొన్నారు. అయితే దీనిపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 14వ తేదీన అనంతపురం జిల్లా పామిడి మండలం పి. కొండాపురం కు చెందిన కుళ్లాయప్ప అనే వ్యక్తి శాస్త్రం చెప్పు కుంటూ జీవనం సాగిస్తుండగా హిందూపురానికి వచ్చిన నేపథ్యంలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఆయన్ను నిందితులు సడ్లపల్లి చెరువు వద్ద శివారు ప్రాంతంలోకి తీసుకెళ్లి దాడి చేసి అతని వద్దనున్న రూ.500 లాక్కోవడంతోపాటు హత మారుస్తామని బెదిరించి రూ 32,500 ఫోన్ పే ద్వారా తమ ఖాతాల్లోకి వేయించు కున్నారన్నారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు దర్యాప్తు నిమిత్తం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం అందిన సమాచారంతో సీఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, జనార్ధన్, ఎస్సై బ్రహ్మానందరెడ్డి, ఏఎస్ఐ అక్బర్ సాబ్, కానిస్టేబుళ్లు సుబ్రహ్మణ్యం, జనార్ధన్, సాయి, చంద్ర, అశోక్, సుధాకర్, రాజు లు ఆకస్మిక దాడులు నిర్వహించి సూగూరు గేట్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకొని విచారించడం నేరాన్ని అంగీకరించారన్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం తోపాటు నగదు, సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా చాకచక్యంగా వ్యవహరించిన సిఐలు, ఎస్సై తదితర పోలీస్ బృందాన్ని ఎస్పీ రత్న అభినందించినట్టు డిఎస్పీ వివరించారు.

# అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తప్పవు

## -ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే భారీ జరిమానా

## -రీజనల్ ఆడిట్ ఎన్ ఫోర్స్ మెంట్ కమిషనర్ నాగేంద్ర

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో అధికారులు అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు లభిస్తే వారిపైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని రీజనల్ ఆడి ఎన్ ఫోర్స్ మెంట్ కమిషనర్ నాగేంద్ర స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితం హిందూపురం వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై 'ప్రజాభూమి' దినపత్రికలో వార్త ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో రీజనల్ ఆడిట్ ఎన్ ఫోర్స్ మెంట్ కమిషనర్ సోమవారం హిందూపురం వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ కృష్ణవేణి తో పాటు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ లను ఇతర అధికారులను ఆయన విచారణ చేశారు. అదేవిధంగా పట్టణంలో డీలర్స్, వివిధ వ్యాపారాల అసోసియేషన్ నాయకులతో అధికారుల తీరుపైన విచారణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో ఎప్పుడూ లేనివిధంగా హిందూపురం సర్కిల్ లో అధికారులు అవినీతికి పాల్పడినట్లు వార్తలు వస్తున్నాయన్నారు. దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేసి నివేదికను సమర్పించాలని తనను ఆదేశించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రాథమిక విచారణ చేపట్టామన్నారు. పూర్తి నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. పారిశ్రామిక వాడలో ఉన్న స్టీల్ పరిశ్రమలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన మాట్లాడుతూ, హిందూపురం రూరల్ మండలంలో ఉన్న స్టీల్ పరిశ్రమలు నెలకు రూ. 2వేల కోట్ల వరకు వ్యాపార లావాదేవీలు జరుగుతాయన్నారు. స్టీల్ పరిశ్రమ నిర్వాహకులు గతంలో రికార్డులు సరిగా నిర్వహణ చేయకపోవడంతో రూ.100 కోట్లకు పైగా జరిమానాలు వేయడం జరిగిందన్నారు. ఇక కియా, కియా అనుబంధ పరిశ్రమల నుంచి రూ. 60 వేల కోట్ల వరకు లావాదేవీలు జరుగుతాయన్నారు. పట్టణంలో జరుగుతున్న జీరో వ్యాపారాల గురించి విలేకరులు ఆయనకు వివరించారు. దీనిపై కూడా అధికారులతో మాట్లాడి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, బిల్లులు ఇవ్వని షాపు నిర్వాహకులపై భారీగా జరిమానాలు విధించడంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ శేషాద్రి, డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాప్తాడు పంచాయతీ అభివృద్ధి తెదేపా లక్ష్యం

## - సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన నాయకులు అధికారులు

ప్రజాభూమి, రాప్తాడు



రాప్తాడు పంచాయతీ అభివృద్ధి తెదేపా లక్ష్యమని తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి, మండల కన్వీనర్ పంపు కొండప్ప అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక నీలకంఠేశ్వర స్వామి దేవాలయం వద్ద 17 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ముందుగా నీలకంటేశ్వర స్వామి దేవాలయంలో తెదేపా నాయకులు ధర్మవరపు మురళి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు . అనంతరం స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడు గ్రామపంచాయతీని ఆధునిక హంగులతో అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఎక్కువ నిధులు రప్తాడు పంచాయతీకి మంజూరయ్యాలా చేస్తున్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఒక్క గ్రామంలో కూడా సిసి రోడ్డు నిర్మించిన పాపాన పోలేదన్నారు . తెదేపా పార్టీకి రాప్తాడు కంచుకోట అని అన్నారు రాప్తాడు అభివృద్ధి లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి , తహసిల్దార్ విజయ కుమారి ,సర్పంచ్ సాకే తిరుపాల్ మాజీ కన్వీనర్ నారాయణస్వామి సాకే జయరాముడు ,అనిల్ , గోనిపట్ల శ్రీనివాసులు , గంగల కుంట రమణ ,కృష్ణ , ఇంద్ర , కొండప్ప ,గుజ్జల నారాయణస్వామి ,డిష్ వెంకటరాముడు, తలారి శివ, దండు నరేంద్ర తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# సెంట్రల్ వర్సిటీని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ అంబికా

## వైస్ ఛాన్సలర్ ఎస్.ఏ. కోరి, బాధ్యతారహితంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని వెల్లడి

ప్రజాభూమి, అనంతపురము



జిల్లా కేంద్రానికి సమీపంలోని బుక్కరాసముద్రం మండల పరిధిలో ఉన్న జంతలూరులోని సెంట్రల్ యూనివర్సిటీలో గత కొన్ని రోజులుగా విద్యార్థులు పలు సమస్యలపై ధర్నా చేస్తున్న నేపథ్యంలో సోమవారం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ యూనివర్సిటీని సందర్శించారు. శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీతో కలిసి ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. ముఖ్యంగా విద్యార్థినులకు సరైన భద్రత లేదని, మహిళా హాస్టళ్లలో వెనుకపై వైపు నుంచి నిచ్చెనలు వేసుకుని కిటికీ ద్వారా బాత్రూంలోకి ఆగంతకులు తొంగి చూస్తున్నారని ఆదివారం రాత్రి యూనివర్సిటీ వీసీ చాంబర్ వద్ద హాస్టల్ విద్యార్థినులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఎంపీ సదరు యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో స్వయంగా వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పనలో యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదంటూ, నిన్న జరిగిన సంఘటన మొదటిసారి కాదని, ఇదే సంఘటన డిసెంబర్ 8న కూడా జరిగిందని, ఈ విషయంపై అప్పుడు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కు, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు లేఖ రాశానని ఎంపీ తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా ఈ సమస్యను మరొకసారి సంబంధిత కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి వైస్ ఛాన్సలర్ ఎస్.ఏ.కోరి నిర్లక్ష్యం పైన, గతంలో జరిగిన సంఘటన పట్ల బాధ్యతారహితంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపైన తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే, విద్యార్థుల భద్రత దృష్ట్యా సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి తగిన సూచనలు చేశారు. 24 గంటలు సీసీ టీవీ ద్వారా నిఘా ఉంచాలని, అలాగే విద్యార్థులకు భోజన విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేని పక్షంలో కాంట్రాక్టర్ ను మార్చేలా చర్యలు తీసుకోవాలని, యూనివర్సిటీలో నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి-దీర్ఘకాలిక బకాయిలు వెంటనే అందించాలి

## -ఆందోళనలు తీవ్రతరం చేస్తాం

## -సీఐటీయూ, అంగన్వాడి నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరంను చేస్తామని సిఐటియు, అంగన్వాడి నాయకులు పేర్కొన్నారు. అంగన్వాడి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పూలకుంట వద్ద ఉన్న ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, కో కన్వీనర్ రామకృష్ణ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి శోభారాణి, అధ్యక్షులు అరుణ లు మాట్లాడుతూ, అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్ర సమయంలో పేర్కొన్నారని, అయితే సమస్యలు పరిష్కరించకపోవడంతో 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టామన్నారు. దీంతో ఆ సమయంలో ప్రభుత్వం దిగివచ్చి జులైలో వేతనాలు పెంచుతామని, మరో 11 డిమాండ్లను పరిష్కరిస్తామని మినిట్స్ కాపీ ఆధారంగా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ సమయంలో చేసిన ఆందోళనలకు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతోపాటు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు శిబిరాల వద్దకు వచ్చి అంగన్వాడీలు చేస్తున్న ఆందోళన న్యాయమైనదని, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత మినిట్స్ కాపీ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని పలుసార్లు కలిసి కోరినప్పటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించ లేదన్నారు. 2019 నుంచి నేటి వరకు అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు పెంచలేదని టిడిపి నాయకులు మాట్లాడడం జరిగింది. దీంతోపాటు సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేస్తామని టిడిపి తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చి పూర్తిగా విస్మరించిందన్నారు. అంగన్వాడీలో పనిచేస్తున్న వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. రూ. 7వేలు వేతనం వస్తున్న అంగన్వాడీలకు ప్రభుత్వం ఎందుకు సంక్షేమ పథకాలు అందించడం లేదన్నారు. సెంటర్ బిల్లులు వెయ్యితో పాటు ఇతర బిల్లులు చాలా సెంటర్లలో సంవత్సరాలకొద్ది రాలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే బడ్జెట్ సమావేశంలో అంగన్వాడీ సమస్యలపై చర్చించాలని, వేతనాలు పెంచాలని, మినీ అంగన్వాడీలకు జిఓ విడుదల చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలని, సంక్షేమ పథకాలు, గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదు పక్షంలో వచ్చే మార్చి నెలలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ ఆందోళన కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, శ్రీరామ్ రెడ్డి వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సోము, మురళి, నాయకులు మహానంది, చిన్నపరెడ్డి, మల్లికార్జున, గిరీష్, నారాయణప్పలు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు శైలమ్మ, భారతి, పద్మక్క, నాగమ్మ, రూప, ఈశ్వరమ్మ, గౌరమ్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677